**రిపోర్టర్లు కావలెను...**

నిత్య నూతనంగా వెలుగుతూ సంచలన వార్తా కథనాలతో ముందుకు సాగుతున్న నేటి ప్రభాత సూర్య దిన పత్రిక లో పనిచేయుటకు తెలంగాణ లోని అన్ని జిల్లా కేంద్రాలలో, నియోజకవర్గాలలో మండల కేంద్రాలలో అంకిత భావంతో పనిచేసే రిపోర్టర్లు కావలెను ఆసక్తి కలిగిన వారు క్రింది ఉన్న నంబర్ కి సంప్రదించగలరు

సంప్రదించవలసిన వారు

9100900931, 9100900918

గమనిక :వాట్సాప్ లో బయోడేటా పంపగలరు



# నేటి ప్రభాత సూర్య

జాతీయ తెలుగు దిన పత్రిక

TGTEL/25/A0784

ప్రచురణ, హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 27 ఎడిటర్ : పోలగోని రాజేష్ పేజిలు : 8, వెల రూ. 4, /- శనివారం - 28 - జూన్ - 2025


## చైనాతో సరిహద్దు వివాదానికి ముగింపు..
# నాలుగు సూత్రాలు ప్రతిపాదించిన భారత్

చైనాతో సరిహద్దు ఉద్రిక్తతల పరిష్కారానికి భారత్ చొరవ

నాలుగు సూత్రాల ఫార్ములాను ప్రతిపాదించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

చైనా రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్ జున్‌తో ఎస్సీఓ సమావేశంలో భేటీ


పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని కూడా ప్రస్తావించిన రాజ్‌నాథ్ సింగ్



ఢిల్లీ: భారత్-చైనా మధ్య చాలాకాలంగా కొనసాగుతున్న సరిహద్దు ఉద్రిక్తతలను తగ్గించి, ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలను మెరుగుపరిచే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఇందులో భాగంగా నాలుగు సూత్రాలతో కూడిన ఒక ప్రత్యేక ఫార్ములాను భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చైనాకు ప్రతిపాదించారు. చైనాలోని

## హైదరాబాద్‌లో ఐఏఎంసీకి రూ.350 కోట్ల భూకేటాయింపు రద్దు చేస్తూ హైకోర్టు సంచలన తీర్పు

- రాయదుర్గంలో 3.5 ఎకరాల కేటాయింపుపై జారీచేసిన జీఓల కొట్టివేత
- ప్రజాప్రయోజన వ్యాజ్యాలపై విచారణ జరిపి తుది తీర్పు వెల్లడి
- నిబంధనలకు విరుద్ధంగా కేటాయింపులు జరిగాయన్న పిటిషనర్లు



- సుమారు రూ.350 కోట్ల విలువైన భూమిపై కీలక తీర్పు
- జనవరిలో వాదనలు ముగియగా, శుక్రవారం తీర్పు వెలువరించిన ధర్మాసనం

## అణుచర్చలపై ట్రంప్ ప్రకటన..
# తోసిపుచ్చిన ఇరాన్

వచ్చే వారం ఇరాన్‌తో అణుచర్చలు అన్న ట్రంప్

అమెరికా ప్రకటనను తీవ్రంగా ఖండించిన టెహ్రాన్

చర్చలు జరిపే ఉద్దేశమే లేదని స్పష్టీకరణ

మధ్యవర్తి ఖతార్‌తో మాట్లాడుతున్నామన్న వైట్‌హౌస్

ఇరాన్‌పై ఆంక్షల సడలింపునకు ట్రంప్ సంకేతాలు




# బనకచర్ల అంశాన్ని రేవంత్ పక్కన పెడుతున్నారు

విషయం లేనందువల్లే రేవంత్ రెడ్డి బూతులు మాట్లాడుతున్నారు: హరీశ్ రావు

బనకచర్లపై కేంద్రాన్ని నిలదీయాలని డిమాండ్

ప్రభుత్వం స్పందించకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్న హరీశ్




హైదరాబాద్: బనకచర్ల ప్రాజెక్ట్ అంశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పీపీటీ) పేరుతో సీఎం కేవలం కాలయాపన చేస్తూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ పీపీటీ కేవలం కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల కోసమే ఇచ్చారని, ఇది ఓ నాటకమని మండిపడ్డారు. 2016 నాటి అజెండా మినిట్స్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని హరీశ్ రావు సవాల్ విసిరారు. ఆనాటి సమావేశంలో మాజీ సీఎం కేసీఆర్ కేవలం




తెలంగాణ రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడు నియామకానికి సమయం ఆసన్నం

- ★ తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడి రేసులో ఈటల రాజేందర్‌తో పాటు ధర్మపురి అరవింద్
- ★ మరికొద్ది రోజుల్లో తెలంగాణ బీజేపీకి నూతన అధ్యక్షుడు రాబోతున్నారనేది ప్రస్తుతం చర్చనీయాంశం
- ★ వచ్చే నెల ఒకటో తేదీనే ప్రకటించే అవకాశం



ఢిల్లీ: తెలంగాణ రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడు నియామకానికి సమయం ఆసన్నమైంది. మరికొద్ది రోజుల్లో తెలంగాణ బీజేపీకి నూతన అధ్యక్షుడు రాబోతున్నారనేది ప్రస్తుతం చర్చనీయాంశమైంది. మరో మూడు నెలల్లోపే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్న తరుణంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిపై అధిష్ఠానం తీవ్రంగా దృష్టి సారించింది. ప్రస్తుతం తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కిషన్‌రెడ్డి స్థానంలో మరొకరి పగ్గాలు అప్పగించేందుకు ఇప్పటికే అధిష్ఠానం సిద్ధమైనట్లు తెలుస్తోంది. తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడి రేసులో ఈటల రాజేందర్‌తో పాటు ధర్మపురి అరవింద్‌లు ముందు వరుసలో ఉన్నట్లు సమాచారం. దీనిపై అధిష్ఠానం కసరత్తు చేస్తున్నట్లు, వచ్చే నెల ఒకటో తేదీనే ప్రకటించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిలో భాగంగా ఈనెల 30వ తేదీన నామినేషన్ల ప్రక్రియ జరుగనుంది. అదే సమయంలో ఏపీ బీజేపీ నూతన అధ్యక్షుడి నియామకం కూడా జరుగనుంది. ఈ రెండు నామినేషన్ల ప్రక్రియ ఈనెల చివరన నిర్వహించే జూలై 1వ తేదీన కొత్త అధ్యక్షుల్ని ప్రకటించే యోచనలో ఉన్నారు. తెలంగాణ బిజెపి ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా శోభ కరంద్లాంజె నియమించగా, ఏపీ బీజేపీ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా పీసీ మోహన్‌ను నియమించారు.

# జీవో 49ను మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్నా

- మావోయిస్టుల ఆరోపణలపై మంత్రి సీతక్క స్పందన
- మావోల ఆరోపణలను తీవ్రంగా ఖండించిన మంత్రి
- ఆదివాసుల జోలికి వెళ్లొద్దని అటవీ అధికారులకు ఆదేశాలిచ్చామన్న సీతక్క



హైదరాబాద్: ఆదివాసీల హక్కుల విషయంలో మావోయిస్టులు చేసిన ఆరోపణలపై తెలంగాణ మంత్రి సీతక్క స్పందించారు. తన మూలాలను తాను ఎన్నడూ మరచిపోలేదని, ఆదివాసీల పక్షాన నిలబడతానని ఆమె స్పష్టం చేశారు. ములుగులో



## ఈ నెల 29న నిజామాబాద్‌కు అమిత్ షా

- పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించనున్న కేంద్ర మంత్రి
- 29న మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట విమానాశ్రయానికి రాక
- అక్కడి నుంచి నేరుగా నిజామాబాద్ పర్యటనకు పయనం

# గేమ్ చేంజర్ కాబట్టే పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హెూదా

- ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్న సీఎం చంద్రబాబు
- వెల్‌నెస్, హ్యాపీనెస్ డెస్టినేషన్‌గా ఏపీని అభివృద్ధి చేస్తామని స్పష్టీకరణ
- రాష్ట్ర పర్యాటక సలహాదారుగా యోగా గురు బాబా రామ్‌దేవ్‌కు బాధ్యతలు
- పెట్టుబడిదారులకు గంటల్లోనే అనుమతులు, పరిశ్రమలకు ప్రోత్సాహకాల వెల్లువ
- నాలుగేళ్లలో హెూటల్ గదుల సంఖ్యను 15 వేలకు పెంచడమే లక్ష్యం




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పర్యాటక చిత్రపటంలో అగ్రస్థానంలో నిలబెడతామని, గ్లోబల్ టూరిజం డెస్టినేషన్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. పర్యాటక రంగం రాష్ట్ర భవిష్యత్తుకు గేమ్ ఛేంజర్ వంటిదని, అందుకే ఈ రంగానికి పారిశ్రామిక హెూదా కల్పించామని ఆయన స్పష్టం చేశారు. విజయవాడలోని మురళీ ఫార్చ్యూన్ హెూటల్‌లో శుక్రవారం జరిగిన గ్లోబల్ ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (జీఎఫ్ఎస్‌టీ) టూరిజం కాన్‌క్లేవ్‌లో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వెల్‌నెస్, హ్యాపీనెస్ ఫ్యూచర్ డెస్టినేషన్‌గా ఏపీని తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు




**ఐటీని మించి ఉద్యోగాలు**

భవిష్యత్తు మొత్తం పర్యాటక రంగానిదే అని, అన్ని 'ఇజం'ల కన్నా టూరిజమే గొప్పదని తాను దశాబ్దాల క్రితమే చెప్పిన మాట ఇప్పుడు నిజమవుతోందని చంద్రబాబు అన్నారు. "వ్యవసాయం, ఐటీ, తయారీ రంగాల కన్నా ఎక్కువగా ఉద్యోగాలు కల్పించే సత్తా ఒక్క పర్యాటక రంగానికే ఉంది. ఈ రంగం 20 శాతం వృద్ధి సాధించగలదు. పెట్టుబడులను ఆకర్షించేలా, ప్రజలకు ఆరోగ్యం, సంపద, ఆనందాన్ని పంచేలా 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ' నినాదంతో ముందుకు వెళ్తున్నాం," అని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలో కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీశైలం సహా అనేక



## చంద్రబాబు... తెలుగు ప్రజలకు దేవుడు పంపిన వరం: బాబా రామ్ దేవ్

ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రశంసలు కురిపించిన యోగా గురు బాబా రామ్‌దేవ్

దేశంలో చంద్రబాబు వంటి దార్శనిక నేత లేరని వ్యాఖ్య

ఏపీ టూరిజం అభివృద్ధికి రూ. 10,329 కోట్ల విలువైన ఒప్పందాలు ఖరారు

హార్సిలీ హిల్స్‌లో ప్రపంచస్థాయి వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయనున్న పతంజలి

## జగన్‌పై తొందరపాటు చర్యలొద్దు..
# పోలీసులకు హైకోర్టు ఆదేశం

సింగయ్య మృతి కేసులో మాజీ సీఎం జగన్‌కు తాత్కాలిక ఊరట




నిందితులపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దన్న న్యాయస్థానం

ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన ఏపీ హైకోర్టు

జగన్‌తో పాటు ఇతరులు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్లపై విచారణ

కేసు తదుపరి విచారణను జులై 1వ తేదీకి వాయిదా

## టెక్నాలజీ ద్వారా
# జీరో క్రైం..



- శాంతిభద్రతలు సరిగా ఉన్నచోటే అభివృద్ధి జరుగుతుంది
- ఐటీ కంపెనీలు, ఏఐ నిపుణులతో ముఖాముఖి
- ఐటీ వల్లే దేశంలో అత్యధిక తలసరి ఆదాయం గల రాష్ట్రంగా తెలంగాణ ఎదిగింది
- దేశంలోనే మోస్ట్ లివబుల్ సిటీగా హైదరాబాద్ రూపుదిద్దుకుంది




## ఇంజినీరింగ్ కళాశాలలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పోటీ పడేలా ఉండాలి

- రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజుల నిర్ణయంపై హేతుబద్ధమైన నిర్ణయం తీసుకోవాలి
- ఇంజినీరింగ్ కళాశాలల్లో వసతులు, బోధన సిబ్బంది.. ఇతర వ్యవహారాలపై గత ప్రభుత్వం విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖతో తనిఖీలు
- ఆయా కళాశాలల్లో బోధన సిబ్బంది, బోధన స్థాయి, కళాశాలల్లో ల్యాబ్‌లు, భవనాలు, ఇతర వసతులు.. ఇలా ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తదనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలనే భావనలో రాష్ట్ర ప్రభుత్వం

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784




## చైనాతో సరిహద్దు వివాదానికి ముగింపు..
# నాలుగు సూత్రాలు ప్రతిపాదించిన భారత్

మొదటి పేజి తరువాయి

చైనాలోని కింగ్‌డావోలో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) సమావేశం సందర్భంగా ఆయన చైనా రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్ జున్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సరిహద్దుల్లో శాంతిని పునరుద్ధరించడమే లక్ష్యంగా రాజ్‌నాథ్ ఈ ప్రణాళికను చైనా ముందుంచారు. రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపాదించిన నాలుగు అంశాల ప్రణాళికలో సరిహద్దు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే కీలకమైన అంశాలు ఉన్నాయి. 2024లో బలగాల ఉపసంహరణ కోసం చేసుకున్న ఒప్పందానికి ఇరు దేశాలు కట్టుబడి ఉండాలని ఆయన స్పష్టం చేశారు. రెండోదిగా, సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్తతలను పూర్తిగా చల్లార్చేందుకు నిరంతర ప్రయత్నాలు కొనసాగించాలని సూచించారు. మూడో అంశంగా, సరిహద్దుల మార్కింగ్, డీలిమిటేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, వివాదాలకు శాశ్వత ముగింపు పలకాలని ప్రతిపాదించారు. చివరగా, ఇరు దేశాల మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించుకోవడానికి, సంబంధాలను మెరుగుపరచడానికి ఇప్పటికే ఉన్న ప్రత్యేక ప్రతినిధుల స్థాయి యంత్రాంగాన్ని ఉపయోగించుకుని కొత్త ప్రక్రియలను రూపొందించాలని తెలిపారు. ఈ సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ కేవలం చైనా సరిహద్దు అంశాలకే పరిమితం కాలేదు. పాకిస్థాన్ ప్రేరేపిత సరిహద్దు ఉగ్రవాదం అంశాన్ని కూడా ఆయన చైనా రక్షణ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంలో భారత్ ఎంతమాత్రం ఉపేక్షించబోదని స్పష్టం చేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా 'ఆపరేషన్ సిందూర్' అనేది ఇప్పుడు భారత్ స్పష్టమైన, సైద్ధాంతిక వైఖరి అని ఆయన నొక్కిచెప్పినట్లు సమాచారం. ఈ చర్చల ద్వారా సరిహద్దుల్లో శాంతిని నెలకొల్పడంతో పాటు, వ్యూహాత్మక అంశాలపై కూడా భారత్ తన దృఢమైన వైఖరిని చైనాకు స్పష్టం చేసినట్లయింది.

# బనకచర్ల అంశాన్ని రేవంత్ పక్కన పెడుతున్నారు

మొదటి పేజి తరువాయి



ఈ పీపీటీ కేవలం కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల కోసమే ఇచ్చారని, ఇది ఓ నాటకమని మండిపడ్డారు. 2016 నాటి అజెండా మినిట్స్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని హరీశ్ రావు సవాల్ విసిరారు. ఆనాటి సమావేశంలో మాజీ సీఎం కేసీఆర్ కేవలం ఇరు రాష్ట్రాలు కూర్చుని ప్రణాళికలు సిద్ధం చేసుకుందామని మాత్రమే అన్నారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఏ ప్రతిపాదననూ ఒప్పుకునేది లేదని కేసీఆర్ ఆనాడే స్పష్టం చేశారని వివరించారు. ఈ నేపథ్యంలో, బనకచర్ల విషయంపై జరగబోయే కేంద్ర జలశక్తి సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం తన వాదనలను బలంగా వినిపించాలని ఆయన డిమాండ్ చేశారు. విషయం లేనందువల్లే సీఎం రేవంత్ రెడ్డి బూతులు మాట్లాడుతున్నారని హరీశ్ రావు విమర్శించారు. "బేసిన్‌కు, బాసిన్‌కు తేడా తెలియని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి" అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఒత్తిడి వల్లే ప్రభుత్వం ఎంపీలతో సమావేశం ఏర్పాటు చేసిందని అన్నారు. తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బనకచర్ల కార్పొరేషన్ ఏర్పాటు కాలేదని, టెండర్లు కూడా పిలవలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ వివాదంలో బీజేపీ తీరును కూడా హరీశ్ తప్పుబట్టారు. "చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా" బీజేపీ నేతల వైఖరి ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు నష్టం జరగకముందే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ జోక్యం చేసుకుని బనకచర్ల ప్రాజెక్టును ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం సరైన రీతిలో స్పందించకపోతే, బనకచర్ల ప్రాజెక్టు వల్ల నష్టపోయే రైతులతో కలిసి సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

# జీవో 49ను మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్నా

హైదరాబాద్: ఆదివాసీల హక్కుల విషయంలో మావోయిస్టులు చేసిన ఆరోపణలపై తెలంగాణ మంత్రి సీతక్క స్పందించారు. తన మూలాలను తాను ఎన్నడూ మరచిపోలేదని, ఆదివాసీల పక్షాన నిలబడతానని ఆమె స్పష్టం చేశారు. ములుగులో విలేకరులతో మాట్లాడిన ఆమె, మావోయిస్టులు తనపై చేసిన విమర్శలను ఖండించారు. ఎవరైనా సరే వాస్తవాలు మాట్లాడాలని మావోయిస్టులకు పరోక్షంగా హితవు పలికారు. వివాదాస్పదంగా మారిన జీవో నంబర్ 49ను తాను వ్యతిరేకించిన విషయాన్ని మంత్రి సీతక్క గుర్తుచేశారు. "ఆదివాసీల హక్కులకు భంగం కలిగించే జీవో 49ను నేను వ్యతిరేకించాను. ఈ విషయంపై మా పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో సమావేశమై చర్చించాను. అడవిలో ఆదివాసుల జోలికి వెళ్లవద్దని, వారిని ఇబ్బంది పెట్టవద్దని నేను, మరో మంత్రి కొండా సురేఖ కలిసి అటవీశాఖ అధికారులకు చాలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాం" అని ఆమె వివరించారు. కొందరు రాజకీయ నాయకుల ప్రోద్బలంతో ఒకరిద్దరు అధికారులు మాత్రమే నిబంధనలు అతిక్రమిస్తున్నారని, మిగతా వారెవరూ ఆదివాసీలను ఇబ్బంది పెట్టడం లేదని ఆమె తెలిపారు. అంతకుముందు, మావోయిస్టులు మంత్రి సీతక్కకు ఒక లేఖ రాశారు. ఒకప్పుడు ఉద్యమంలో పనిచేసిన సీతక్క, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా ఉండి ఆదివాసీల హక్కులను గాలికొదిలేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కుల ఉల్లంఘనకు ఆమెదే పూర్తి బాధ్యత అని లేఖలో పేర్కొన్నారు. ముఖ్యంగా, కుమురం భీమ్ జిల్లాలో 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించేందుకు ప్రభుత్వం జీవో 49ను తీసుకొచ్చిందని మండిపడ్డారు. కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చేందుకే ఈ జీవోను రూపొందించారని విమర్శించారు. ఈ జీవోను తక్షణమే రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ లేఖపై మంత్రి సీతక్క వెంటనే స్పందించి తన వైఖరిని స్పష్టం చేశారు.

# గేమ్ చేంజర్ కాబట్టే పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీశైలం సహా అనేక పుణ్యక్షేత్రాలు, వెయ్యి కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతం, కోనసీమ అందాలు, హార్సిలీ హిల్స్ వంటివి ఏపీకి గొప్ప ఆకర్షణలని ఆయన పేర్కొన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టును కూడా చేపడుతున్నట్లు తెలిపారు.

పెట్టుబడులకు రెడ్ కార్పెట్

రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులకు అత్యంత వేగంగా అనుమతులు మంజూరు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. "అనుమతుల కోసం ఒక్క గంట కూడా వృథా కానివ్వం. రియల్ టైంలో అనుమతులు ఇచ్చేందుకు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని అమలు చేస్తున్నాం. మా ప్రభుత్వంలో అవినీతికి తావులేదు, కేవలం పారదర్శకత, జవాబుదారీతనం మాత్రమే ఉంటాయి,'' అని ఆయన స్పష్టం చేశారు. పర్యాటక ప్రాజెక్టులకు విద్యుత్ సబ్సిడీలతో పాటు అనేక ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 3 వేల హోటల్ గదులు ఉండగా, రాబోయే నాలుగేళ్లలో ఈ సంఖ్యను 15 వేలకు పెంచడమే లక్ష్యమని ఆయన వెల్లడించారు. ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులకు మరిన్ని ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.

టూరిజం సలహాదారుగా బాబా రామ్‌దేవ్

ఈ సందర్భంగా, రాష్ట్రంలో వెల్‌నెస్ టూరిజాన్ని ప్రోత్సహించేందుకు పర్యాటక సలహాదారుగా వ్యవహరించాలని బాబా రామ్‌దేవ్ ను చంద్రబాబు కోరారు. "యోగా ద్వారా ప్రజల్ని మీరు ఎలా ప్రభావితం చేశారో, అదే విధంగా ఏపీ పర్యాటక రంగానికి బ్రాండింగ్ చేసి పెట్టుబడులు తీసుకురావాలి" అని చంద్రబాబు పేర్కొన్నారు. మదనపల్లిలో ఏర్పాటు చేయబోయే వెల్‌నెస్ సెంటర్‌ను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దాలని కోరారు.

గత అనుభవంతో భవిష్యత్ ప్రణాళిక

మూడు దశాబ్దాల క్రితం తాను ఐటీ రంగాన్ని ప్రోత్సహించినప్పుడు ఎవరూ నమ్మలేదని, కానీ ఇప్పుడు దాని ఫలాలను తెలుగువారే ప్రపంచవ్యాప్తంగా అందుకుంటున్నారని చంద్రబాబు గుర్తుచేశారు. "అప్పుడు ప్రతి కుటుంబంలో ఒక ఐటీ నిపుణుడు ఉండాలని అన్నాను. ఇప్పుడు 'వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్' అనే నినాదాన్ని ఇస్తున్నాను. ఈ లక్ష్యం కూడా త్వరలోనే నెరవేరుతుంది. ఏపీలో మీ పెట్టుబడి సురక్షితం. ఇదే సరైన సమయం, ఇప్పుడు కాకపోతే అవకాశం కోల్పోతారు" అంటూ పెట్టుబడిదారులకు పిలుపునిచ్చారు. త్వరలో అమరావతిలో క్వాంటం వ్యాలీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని విస్తృతంగా అమలు చేస్తామన్నారు. ఆగస్టు 15 నాటికి ప్రభుత్వ పౌరసేవలన్నీ వాట్సాప్ ద్వారానే అందిస్తామని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని ఆయన హామీ ఇచ్చారు.

## హైదరాబాద్‌లో ఐఏఎంసీకి రూ.350 కోట్ల భూకేటాయింపు రద్దు చేస్తూ హైకోర్టు సంచలన తీర్పు

హైదరాబాద్: హైదరాబాద్‌లోని అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్ (ఐఏఎంసీ)కు అత్యంత విలువైన ప్రాంతంలో చేసిన భూ కేటాయింపులను తెలంగాణ హైకోర్టు రద్దు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గతంలో జారీ చేసిన జీఓలను కొట్టివేస్తూ శుక్రవారం సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేటాయింపు నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాలపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి మండలం రాయదుర్గంలో గల సర్వే నెంబరు 83/1లో 3.5 ఎకరాలకు పైగా భూమిని ఐఏఎంసీకి కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఐటీ కారిడార్‌లో ఉన్న ఈ భూమి విలువ సుమారు రూ. 350 కోట్లు ఉంటుందని అంచనా. అయితే, ప్రభుత్వ భూమిని ఒక ప్రైవేట్ సంస్థకు కేటాయించడం చట్టవిరుద్ధమని న్యాయవాది కె. రఘునాథ్‌రావు, వెంకటరామ్‌రెడ్డి వేర్వేరుగా హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. జస్టిస్ కె. లక్ష్మణ్, జస్టిస్ కె. సుజనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లపై విచారణ చేపట్టింది. న్యాయవాది రఘునాథ్‌రావు వాదనలు వినిపిస్తూ, సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా, నిబంధనలను అతిక్రమించి ప్రభుత్వం ఈ కేటాయింపులు జరిపిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు, ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ (ఏజీ) వాదనలు వినిపించారు. హైదరాబాద్‌లో ఐఏఎంసీ ఏర్పాటు వల్ల అంతర్జాతీయ వాణిజ్య వివాదాల పరిష్కారం సులభతరం అవుతుందని తెలిపారు. న్యాయస్థానాల వెలుపల వివాదాలు పరిష్కారమవ్వాలని కోర్టులే ప్రోత్సహిస్తున్నాయని, దీనివల్ల న్యాయవ్యవస్థపై భారం కూడా తగ్గుతుందని ఆయన తెలిపారు. ఇరుపక్షాల వాదనలు ఈ ఏడాది జనవరిలోనే ముగియడంతో, ధర్మాసనం తీర్పును రిజర్వులో ఉంచింది. తాజాగా శుక్రవారం తుది తీర్పును వెలువరిస్తూ, ఐఏఎంసీకి భూమిని కేటాయించడంతో పాటు, దాని ప్రస్తుత భవన నిర్వహణ కోసం జారీ చేసిన జీఓలను సైతం పూర్తిగా కొట్టివేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ తీర్పుతో ఐఏఎంసీకి రాష్ట్ర ప్రభుత్వం చేసిన భూ కేటాయింపులు రద్దయ్యాయి.

## అణుచర్చలపై ట్రంప్ ప్రకటన..
# తోసిపుచ్చిన ఇరాన్

అమెరికా,ఇరాన్: అంతర్జాతీయంగా తీవ్ర ఉత్కంఠ రేపుతున్న ఇరాన్ అణు కార్యక్రమంపై అమెరికాతో చర్చలు జరగనున్నాయంటూ వచ్చిన వార్తల్లో వాస్తవం లేదని ఇరాన్ తేల్చిచెప్పింది. వచ్చే వారమే టెహ్రాన్‌తో అణు ఒప్పందంపై సమావేశం ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనను ఇరాన్ విదేశాంగ శాఖ కొట్టిపారేసింది. దీంతో ఈ కీలక విషయంపై ఇరు దేశాల మధ్య భిన్న స్వరాలు వినిపిస్తుండటం గందరగోళానికి దారితీసింది.

అమెరికా అవునంటుంది.. ఇరాన్ కాదంటోంది

హేగ్‌లో జరిగిన నాటో శిఖరాగ్ర సమావేశంలో డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ.. ఇరాన్‌తో అణుచర్చలు పునఃప్రారంభం కానున్నాయని వెల్లడించారు. అణ్వాయుధాల తయారీ ఆలోచనను విరమించుకుంటే ఇరాన్‌తో ఒక మంచి ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ఇరాన్ ఆర్థిక పునర్నిర్మాణానికి నగదు అవసరమని, అందుకు సహకరించేలా ఆ దేశ చమురు ఎగుమతులపై ఉన్న కొన్ని ఆంక్షలను సడలించే విషయాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు ట్రంప్ సంకేతాలిచ్చారు. అయితే, ట్రంప్ వ్యాఖ్యలు చేసిన కొద్దిసేపటికే ఇరాన్ తీవ్రంగా స్పందించింది. ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి అబ్బాస్ అరాగ్చీ మాట్లాడుతూ… అమెరికాతో అణు ఒప్పందం గురించి చర్చించే ఆలోచనే తమకు లేదని స్పష్టం చేశారు. ఇటీవల తమ దేశంపై జరిగిన దాడుల వల్ల చాలా నష్టం వాటిల్లిందని, ప్రస్తుతం తమ అణు కార్యక్రమాన్ని పునఃప్రారంభించడంపై అధికారులు దృష్టి సారించారని ఆయన తెలిపారు. ఈ సమయంలో అమెరికాతో భేటీ అయ్యే ప్రసక్తే లేదని ఆయన పేర్కొన్నారు.

మధ్యవర్తి ఖతార్‌తో మాట్లాడుతున్నాం: వైట్‌హౌస్

మరోవైపు ఈ అంశంపై వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలినా లీవిట్ స్పందిస్తూ కాస్త భిన్నమైన ప్రకటన చేశారు. ప్రస్తుతానికి ఇరాన్‌తో ఎలాంటి చర్చలు ఖరారు కాలేదని చెబుతూనే, ఒప్పందం కోసం మధ్యవర్తిత్వం వహిస్తున్న ఖతార్‌తో మాత్రం తాము సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. దీంతో తెర వెనుక చర్చల ప్రక్రియ కొనసాగుతోందన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఏదేమైనా ఒకే అంశంపై ఇరు దేశాల నుంచి పరస్పర విరుద్ధ ప్రకటనలు రావడం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

# ఈ నెల 29న నిజామాబాద్‌కు అమిత్ షా

హైదరాబాద్: నిజామాబాద్ జిల్లా రైతులు ఎప్పుడెప్పుడని ఎదురు చూస్తున్న పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా ఈ కార్యాలయం ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమం కోసం ఆయన ఈ నెల 29వ తేదీన నిజామాబాద్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించి బీజేపీ వర్గాలు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నాయి. కేంద్ర మంత్రి అమిత్ షా ఈ నెల 29న మధ్యాహ్నం 1 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి ఆయన నేరుగా నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన పసుపు బోర్డు ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. జిల్లా రైతుల చిరకాల డిమాండ్‌గా ఉన్న పసుపు బోర్డు కార్యాలయాన్ని ఆయన అధికారికంగా ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు.

## జగన్‌పై తొందరపాటు చర్యలొద్దు..
# పోలీసులకు హైకోర్టు ఆదేశం

అమరావతి: పల్నాడు జిల్లా రెంటపాళ్ల గ్రామంలో సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన ఘటనలో మాజీ సీఎం వైఎస్ జగన్‌కు ఏపీ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి దాఖలైన క్వాష్ పిటిషన్లపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, నిందితులపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను జులై 1వ తేదీకి వాయిదా వేసింది. పల్నాడు జిల్లా పర్యటన సందర్భంగా సింగయ్య మృతికి వైఎస్ జగనే కారణమంటూ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ జగన్ హైకోర్టును ఆశ్రయించారు. బుధవారం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా, ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. ఈ కేసులో నిందితులుగా ఉన్నవారు క్వాష్ పిటిషన్లు దాఖలు చేసినందున, వారిపై దూకుడుగా వ్యవహరించవద్దని పోలీసు శాఖకు న్యాయమూర్తి సూచించారు. ఈ కేసులో జగన్‌తో పాటు ఆయన కారు డ్రైవర్ రమణారెడ్డి, వ్యక్తిగత సహాయకుడు నాగేశ్వర్ రెడ్డి, వైసీపీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, పేర్ని నాని, విడదల రజనిలను కూడా పోలీసులు నిందితులుగా చేర్చారు. వారంతా కూడా తమపై నమోదైన కేసులను కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో వేర్వేరుగా క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లన్నింటిపై కలిపి న్యాయస్థానం విచారణ జరుపుతోంది. కాగా, జగన్ ప్రచార వాహనం కింద పడటం వల్లే సింగయ్య మృతి చెందాడని చెప్పడానికి స్పష్టమైన వీడియో ఫుటేజ్ అందుబాటులో ఉందని గుంటూరు ఎస్పీ సతీశ్ కుమార్ గతంలో వెల్లడించారు. సంఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజ్, డ్రోన్ దృశ్యాలు, స్థానికులు తీసిన వీడియోలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే జగన్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.

# చంద్రబాబు... తెలుగు ప్రజలకు దేవుడు పంపిన వరం



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక విజనరీ లీడర్ అని, దేశంలో ఆయనతో పోల్చదగిన ప్రజాహిత నాయకుడు మరొకరు లేరని ప్రముఖ యోగా గురు బాబా రామ్‌దేవ్ కొనియాడారు. విజయవాడలో జీఎఫ్ఎస్‌టీ టూరిజం కాన్‌క్లేవ్‌లో పాల్గొన్న ఆయన, చంద్రబాబు నాయకత్వ పటిమపై ప్రశంసల జల్లు కురిపించారు. తెలుగు ప్రజల కోసం దేవుడు పంపిన వరంగా చంద్రబాబును అభివర్ణించారు. ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి సమక్షంలో రాష్ట్ర పర్యాటక రంగంలో భారీ పెట్టుబడులకు వేదికగా నిలిచింది.

చంద్రబాబు పనితీరు అద్భుతం

ఈ సందర్భంగా బాబా రామ్‌దేవ్ మాట్లాడుతూ, "సృజనాత్మకత, ఉత్పాదకత, వృత్తి నైపుణ్యం, సామర్థ్యం వంటి గుణాలకు చంద్రబాబు కేరాఫ్ అడ్రస్. రాష్ట్ర ప్రగతి కోసం ఆయనకున్న దార్శనికత మరెవరికీ లేదు. అందరికంటే ఒక అడుగు ముందుండి ఆలోచించడం ద్వారా ఆయన తన జీవసంబంధమైన వయసును కూడా రివర్స్ చేశారు" అని అన్నారు. విదేశీ పర్యటనలకు వెళ్లే పర్యాటకులు పారిస్, స్విట్జర్లాండ్ వంటి ప్రాంతాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని అద్భుతమైన పర్యాటక ప్రాంతాలను కూడా సందర్శించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర పర్యాటక రంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపడానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు.


ఏపీలో పతంజలి భారీ ప్రాజెక్టులు

ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని బాబా రామ్‌దేవ్ ప్రకటించారు. చిత్తూరు జిల్లాలోని హార్సిలీ హిల్స్‌లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఒక వెల్‌నెస్ సెంటర్‌ను పతంజలి సంస్థ ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా, కోనసీమలోని దిండి వంటి ప్రాంతాల్లో 'వెడ్డింగ్ క్రూయిజ్ బోట్' తరహా ప్రాజెక్టును చేపట్టేందుకు ఆసక్తిగా ఉన్నామన్నారు. భారతీయ సంప్రదాయ వివాహ వేడుకలను నిర్వహించేందుకు వీలుగా 'డెస్టినేషన్ వెడ్డింగ్' ప్రాజెక్టును అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తే, ఏపీ పర్యాటకానికి తాను ప్రచారకర్తగా వ్యవహరిస్తానని ఆయన ముందుకొచ్చారు. కార్యక్రమం అనంతరం, హరిద్వార్ నుంచి తెచ్చిన పవిత్ర గంగాజలాన్ని చంద్రబాబుకు అందజేశారు.

**రూ. 10,329 కోట్ల విలువైన ఒప్పందాలు**

ఈ కాన్‌క్లేవ్‌లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర పర్యాటక రంగంలో కీలక ఒప్పందాలు జరిగాయి. మొత్తం 82 ప్రాజెక్టులకు సంబంధించి రూ. 10,329 కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలపై ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థతో పలు కంపెనీలు సంతకాలు చేశాయి. అనంతరం, ముఖ్యమంత్రి చంద్రబాబు, బాబా రామ్‌దేవ్‌తో కలిసి పర్యాటక బ్రోచర్, కాఫీ టేబుల్ బుక్, పర్యాటక ఈవెంట్ల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అంతకుముందు, హోటల్ గదుల తరహాలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన టూరిజం క్యారవాన్‌లను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర పర్యాటక రంగానికి కొత్త ఊపునిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# టెక్నాలజీ ద్వారా జీరో క్రైం..



గుంటూరు: శాంతిభద్రతలు సరిగా ఉన్నచోటే అభివృద్ధి జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుంటూరులోని ఆర్వీఆర్ జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీసు ఏఐ హ్యాకథాన్‌ను సీఎం ప్రారంభించారు. ఐటీ కంపెనీలు, ఏఐ నిపుణులతో ముఖాముఖి అనంతరం ఆయన ప్రసంగించారు. ఐటీ వల్లే దేశంలో అత్యధిక తలసరి ఆదాయం గల రాష్ట్రంగా తెలంగాణ ఎదిగింది. దేశంలోనే మోస్ట్ లివబుల్ సిటీగా హైదరాబాద్ రూపుదిద్దుకుంది. ఉమ్మడి రాష్ట్రంలో రౌడీయిజం, నక్సలిజం, స్మగ్లర్లను కట్టడి చేశాం. సీబీఎన్ ఉన్నంత వరకూ నేరస్థులకు చోటు లేదు. సాంకేతికతతో పాటు సంఘ విద్రోహశక్తులపై దృష్టి పెట్టాం. క్వాంటం వ్యాలీ కింద ఏఐకి ప్రాధాన్యం ఇచ్చాం. ఏఐ ద్వారా ప్రపంచ వ్యాప్తగా తెలుగువారి సత్తా చాటాలి. ఏఐ వస్తే ఉద్యోగాలు పోతాయనేది అపోహ మాత్రమే. ఆగస్టు 15 నుంచి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ఇంటి నుంచే ధ్రువపత్రాలు పొందొచ్చు. ఎప్పటికప్పుడు టెక్నాలజీని ఉపయోగించుకోవాలి. రాబోయే రోజుల్లో హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్ చేస్తే ప్రపంచాన్ని జయించే పరిస్థితి వస్తుంది. దేశంలో మొట్టమొదటి సారిగా డ్రోన్ సిటీ, స్పేస్ సిటీ ఏర్పాటు చేయబోతున్నాం. రాష్ట్రంలో ప్రతి ఇంటిని జియో ట్యాగింగ్ చేస్తున్నాం. భవిష్యత్తులో ఏదైనా విపత్తు వస్తే డ్రోన్ ద్వారా వారికి సాయం అందిస్తాం. ప్రజల డేటాను ఏఐ సాయంతో విశ్లేషించి సమస్యలు పరిష్కరిస్తాం. గతంలో ఐటీ గురించి మాట్లాడినట్టు ఇప్పుడు ఏఐ గురించి మాట్లాడుతున్నారు. ప్రపంచానికి నాయకత్వం వహించే సత్తా భారతీయులది. మన యువతే నాయకత్వం వహించే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. థింక్ గ్లోబల్లీ యాక్ట్ లోకల్లీ నినాదం అందిపుచ్చుకోవాలి. నాలెడ్జ్ ఎకానమిలో తెలుగు వారు అగ్రస్థానంలో ఉండాలి. దీని కోసం నాతో కలిసి పని చేసేందుకు ముందుకు రండి. ఏఐ విషయంలో ఇది ఆరంభం మాత్రమే.

టెక్నాలజీ ద్వారా జీరో క్రైం..

ర్యాపిడో వ్యవస్థాపకులు మన గుంటూరుకు చెందిన వారే. యాప్ ద్వారా ఆటోలను అనుసంధానం చేసి ప్రయాణ సేవలు అందిస్తున్నారు. ఇప్పుడు అది బిలియన్ డాలర్ల కంపెనీ గా మారింది. వినూత్నంగా ఆలోచిస్తే ప్రపంచాన్ని శాసించే అవకాశం వస్తుంది. ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చాం. టెక్నాలజీ ద్వారా జీరో క్రైం సాధ్యం. ఆడబిడ్డలను వేధిస్తే అదే వారికి చివరి రోజు కావాలి. వైఎస్ వివేకానందరెడ్డి హత్యలో అసలు విషయం గూగుల్ టేకౌట్ ద్వారా బయటికొచ్చింది. సాంకేతికత సరిగ్గా వినియోగించుకుంటే ఫలితాలు వస్తాయి. మాజీ సీఎం తెనాలికి వచ్చి గంజాయి బ్యాచ్ ను పరామర్శించారు. ప్రజలను వేధించే వారిని అలాగే వదిలేయాలా. బాబాయ్‌ని చంపి ఎన్ని నాటకాలు ఆడారో మీరు చూశారు. టీవీల్లో గుండెపోటు.. పోస్ట్ మార్టం తర్వాత గొడ్డలి పోటు అయింది. తెల్లారే సరికి ఆ కత్తి నా చేతిలో పెట్టి నారాసుర రక్త చరిత్ర అన్నారు. ఆ రోజే హంతకులను అరెస్టు చేయకపోవటం తప్పు. అలాంటి వ్యక్తులు రాజకీయాలకు అర్హులు కాదు. ఒకప్పుడు రౌడీ పక్కన నిలబడాలంటే రాజకీయ నాయకులు సిగ్గు పడేవారు. ఇప్పుడు రౌడీలు రాజకీయ నాయకులుగా మారారు. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు" అని చంద్రబాబు హెచ్చరించారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 'నేను కదా ఫోన్ ట్యాపింగ్ బాధితుడ్ని..
# నన్ను కదా పిలవాల్సింది'



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అసలు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ ఎటు పోతుందో అర్థం కావడం లేదన్నారు. తాను దుబ్బాక ఉప ఎన్నికల టైమ్‌లోనే తన ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఫిర్యాదు ఇచ్చానని, కానీ ఇప్పటివరకూ తనను విచారణకు పిలవలేదన్నారు. కానీ ఈ కేసుకు సంబంధం లేని కాంగ్రెస్ నేతలను విచారణకు పిలుస్తున్నారన్నారంటూ అసహనం వ్యక్తం చేశారు. తాను అసలు ఫోన్ ట్యాపింగ్ బాధితుడినని, తనను విచారణకు పిలవకుంటా ఎవరెవరినో పిలుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసును గాంధీ భవన్, జూబ్లీహిల్స్ మధ్య పంచాయతీలా మార్చారని, సిట్‌కు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. డైలీ సీరియల్‌లా రోజుకొకరిని పిలుస్తున్నారని, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ములాఖత్ అయ్యి పని చేస్తున్నాయనడానికి ఇదే నిదర్శనమన్నారు. కాళేశ్వరం కమిషన్, ట్యాపింగ్ కేసులో చివరగా ప్రజల ముందు ప్రభుత్వం పెట్టేది గాడిద గుడ్డే. కాంంగ్రెస్‌కు కేసులలో చిత్తశుద్ధి లేదు. ఇందిరమ్మ ఇళ్లు రైతు భరోసాలో చిత్తశుద్ధి లేదు. కేవలం ప్రచార ఆర్భాటాలే తప్ప మరో ధ్యాసే లేదు' అని రఘునందన్‌రావు మండిపడ్డారు.

అన్నపూర్ణా క్యాంటీన్ల పేరు ఎందుకు మారుస్తున్నారు?


జీహెచ్ఎంసీలో అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పుపై రఘునందన్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంగితజ్ఞానం పక్కన పెట్టి అన్నపూర్ణ క్యాంటిన్ల పేర్లు మార్చారన్నారు. పేర్ల మార్పుతో డైవర్షన్ పాలనను కాంగ్రెస్ కొనసాగిస్తోంది. బల్దియాలో పరిష్కరించాల్సిన సమస్యలు చాలానే ఉన్నాయి. మేయర్ కనీసం అవగాహనతో మాట్లాడాలి. కాంగ్రెస్ పాలన చూసి గ్రామాల్లో ప్రజలు నవ్వుకుంటున్నారు' అని విమర్శించారు.

# ఇంజినీరింగ్ కళాశాలలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పోటీ పడేలా ఉండాలి



హైదరాబాద్: తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలల ఫీజుల నిర్ణయంపై ప్రభుత్వం హేతుబద్ధమైన నిర్ణయం తీసుకునే యోచనలో ఉన్నారు. కృత్రిమ మేధ (ఏఐ) వంటి కోర్సులు సాంకేతిక రంగంపై బలమైన ప్రభావం చూపుతున్న నేపథ్యంలో తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పోటీ పడేలా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజుల నిర్ణయంపై హేతుబద్ధమైన నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఆయా కళాశాలల్లో బోధన సిబ్బంది, బోధన స్థాయి, కళాశాలల్లో ల్యాబ్‌లు, భవనాలు, ఇతర వసతులు.. ఇలా ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తదనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలనే భావనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. కృత్రిమ మేధ (ఏఐ) వంటి కోర్సులు సాంకేతిక రంగంపై బలమైన ప్రభావం చూపుతున్న నేపథ్యంలో తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పోటీ పడేలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. మారుతున్న మార్కెట్ అవసరాలకు తగినట్లు కళాశాలలు ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతూ ప్రణాళిక బద్ధంగా ముందుకువెళ్లేలా వ్యవస్థను రూపొందించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్ కళాశాలల్లో మెరుగైన వసతులు, బోధన సిబ్బంది, ల్యాబ్‌లు.. ఏఐసీటీఈ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలని ఆశిస్తున్నారు. ఫీజుల నిర్ణయానికి వీటినే ప్రాతిపదిక తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఫీజుల నిర్ణయానికి సంబంధించి ఇస్లామిక్ అకాడమీ ఆఫ్ ఎడ్యుకేషన్ వర్సెస్ కర్ణాటక, పీఏ ఇనాందార్ అండ్ అదర్స్ వర్సెస్ మహారాష్ట్ర కేసుల్లో .. ఆయా కళాశాలల్లోని వసతులు, ల్యాబ్‌లు, లెక్చరర్లకు ఆ సంస్థ ఇచ్చే వేతనాలు, బోధన, బోధనేతర సిబ్బంది, కళాశాల భవిష్యత్ ప్రణాళికలు, కళాశాల ప్రమాణాల పెంపునకు తీసుకుంటున్న నిర్ణయాలను ప్రతిపాదిక చేసుకోవాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఫీజుల నిర్ణయంలో సుప్రీంకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇంజినీరింగ్ కళాశాలల్లో వసతులు, బోధన సిబ్బంది.. ఇతర వ్యవహారాలపై గత ప్రభుత్వం విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖతో తనిఖీలు చేయించింది. ఆ శాఖ క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసి నివేదిక రూపొందించింది. కానీ గత ప్రభుత్వం ఆ నివేదికపై ఎటువంటి చర్య తీసుకోలేదు. కానీ తమకు నచ్చిన కళాశాలలకు ఫీజులు పెంచుకునే అవకాశాన్ని కల్పించి.. మరికొన్ని కళాశాలలకు మాత్రం పక్షపాత వైఖరితో మొండి చేయి చూపింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఆ నివేదిక పరిశీలనతో పాటు ఇంజినీరింగ్ కళాశాలల్లో అందుతున్న విద్యా ప్రమాణాలను మదింపు చేసి ఫీజులపై నిర్ణయం తీసుకునేందుకు ఒక కమిటీని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అదే సమయంలో ఇంజినీరింగ్ కళాశాలలో ప్రవేశాలకు సంబంధించిన కౌన్సెలింగ్ ప్రక్రియను నిర్దేశిత సమయంలోనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

# నూతన పట్టు వస్త్రాలంకరణ మహొత్సవములో పాల్గొని ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు దూదిపాల వేణుధర్ రెడ్డి గారు



ప్రభాత సూర్య న్యూస్ కొండమల్లేపల్లి జూన్ 27 కొండమల్లేపల్లి,,, మండలం, చింతకుంట్ల గ్రామనికి చెందిన ఏదుల్ల సాయేలు గారి కుమార్తె కుమారుడు సాక్షిక వర్షిత్ పట్టు వస్త్రాలంకరణ మహొత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి న సభ్యులు దూదిపాల వేణుధర్ రెడ్డి గారూ వారితో ముత్యాలు, బుచ్చయ్య, వినోద్, మురళి, పంది నాగేష్, ఏదుల్ల శంకర్, ఏదుల్ల పెద్దులు, ఎద్దుల లక్ష్మయ్య, ఏదుల్ల రమేష్, నల్ల ఆదం, పంది రామస్వామి, ఎద్దుల శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో అండర్ 16,19 క్రికెట్ ఎంపిక పోటీలు




నేటి ప్రభాత సూర్య బెల్లంపల్లి 27: తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 29 వ తేదీన బెల్లంపల్లి రైల్వే స్టేషన్ వద్దగల శ్రీ మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీలో మంచిర్యాల జిల్లా స్థాయి క్రికెట్ ఎంపిక పోటీలు జరుగుతాయని జిల్లా ఇన్చార్జ్ పైడిమల్ల నర్సింగ్, జిల్లా కోఆర్డినేటర్ అల్లం వెంకటేశ్వర్లు, జిల్లా కోచ్ జాడి శేఖర్ తెలిపారు. ఈ పోటీలలో 16,19 సంవత్సరాల లోపు వారికి ఎంపిక ఉంటుందని వారు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో జరిగే టోర్నమెంట్లో పాల్గొంటారని వారు తెలిపారు. ఈ ఎంపిక పోటీలలో పాల్గొనే క్రీడాకారులు తెల్లని దుస్తులు, ఆధార్ కార్డుతో హాజరుకావాలని వారు కోరారు. వివరాలకు 6281 420180, 9440356329, 7981098099 మొబైల్ ఫోన్లను సంప్రదించాలని వారు కోరారు.

# వివేక్ అనే బీహార్ వ్యక్తి ఆత్మహత్య



ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య,జూన్ ఇంచార్జ్ (జూన్ 27): బీహార్ కు చెందిన వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బీహార్ లోని పాట్నకు చెందిన వివేక్ (26), ఐదు నెలల కింద బీహార్ కు చెందిన కాంచన(24) ను ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఇబ్రహీంపట్నం వచ్చి ప్రగతి నగర్ లో ఉంటూ కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత వారం రోజుల నుంచి భార్య భర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. దీంతో మనస్థాపానికి గురై శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయంలో భార్య ఇంట్లో లేని సమయంలో వివేక్ రూమ్ లో గడియ పెట్టుకొని వెంటిలేటర్ కు చీరతో ఉరి వేసుకుని బలవన్మరణానిక పాల్పడ్డాడు. భార్య డోర్ కొట్టగా ఎంతకు తెరవకపోగా అనుమానం వచ్చి ఇరుగు పొరుగు వారి సహాయంతో తలుపులు పగలగొట్టి తీసేలోపు అప్పటికే మరణించాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఇబ్రహీంపట్నం ఎస్ ఐ రామకృష్ణ తెలిపారు.

## పురుషోత్తం,, కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం




షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇన్చార్జి (జూన్ 27): కేశంపేట్ మండల కేంద్రంలో సాంబ పురుషోత్తం అలియాస్ కొండారెడ్డిపల్లి పురుషోత్తం మరణించిన విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి గారు 5000/- రూపాయలు మరియు ఎల్లారెడ్డి 4000/- రెడ్డి సేవా సమితి ఉపాధ్యక్షులు మరియు తలసాని పవన్ కుమార్ రెడ్డి3000/- రెడ్డి సేవా సమితి మండల ప్రధాన కార్యదర్శి ఆర్థిక సహాయం చేసినారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిమ్మగాళ్ల ఆంజనేయులు యాదయ్య సునీల్ పులిమామిడి యాదయ్య గూడ లింగమయ్య మల్లేష్ నాగిళ్ల చందు తదితరులు పాల్గొన్నారు.

# గొడుకొండ్ల వేణుగోపాలస్వామి గుడి చైర్మన్ గా అల్వాల జంగయ్య



చింతపల్లి-నేటి ప్రభాత సూర్య ( జూన్ 27) : గత 200 సంవత్సరాల క్రితం చింతపల్లి మండల పరిధిలోని గొడకొండ్ల గ్రామంలో నెలకొని ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి గుడిని ప్రతి సంవత్సరం పాలకులు ఎంతో అభివృద్ధి చేస్తూ ముందుకు తీసుకెళ్తున్నారు. ఇటీవల వేణుగోపాల స్వామి గుడి చైర్మన్ గా విధులు నిర్వర్తించిన అంగిరేకుల గోపాల్ పదవి కాలం రెండు సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేశారు. గురువారంతో వారి పదవి కాలం పూర్తి కావడంతో నూతనంగా గొడకొండ్ల గ్రామానికి చెందిన అల్వాల జంగయ్య గౌడ్ ను శుక్రవారం నూతన గుడి చైర్మన్ గా అధికారికంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు ఇడుకుళ్ళ రాము, గ్యార యాదయ్య, వెంకటయ్య, జంగయ్య, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ సర్పంచ్ అంగిరేకుల గోవర్ధన్, మాజీ చైర్మన్ అంజి రేకుల కుల గోపాల్,శ్రీ వెంకటేశ్వర స్వామి గుడికి చైర్మన్ ఊరే లక్ష్మణ్, ఆంగిరేకుల శ్రీకాంత్ మద్దెల కృష్ణ గౌడ్, లగ్గోనియాదయ్య గౌడ్, రామిని నగేష్, ముడిగామల్లేష్ బెదర కోట భాస్కర్ యాదవ్, కోడిదూటి జంగయ్య, శివ, ఈదయ్య, మహేషౌడ్, కృష్ణయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎంఈఓ మనోహర్ విశేష కృషి

ప్రైవేటు పాఠశాలల నుండి..ప్రభుత్వ పాఠశాలలో చేరిన 600 మంది విద్యార్థులు..

రాష్ట్రంలోనే ఎక్కడలేని విధంగా విస్తృతంగా బడిబాట కార్యక్రమం ప్రచారం.

హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాల నేతలు.




షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూన్ 27): రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండల విద్యాధికారిగా పనిచేస్తున్న టీ. మనోహర్ కృషి విశేషంగా కనిపిస్తుంది. జూన్ నెల ఆరోవ తేదీ నుండి ప్రారంభమైన బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రైవేటు పాఠశాలల నుండి సుమారు 600 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరారు. రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా తన సొంత డబ్బులతో విస్తృతంగా వాహనం ద్వారా మండల వ్యాప్తంగా బడిబాట కార్యక్రమాన్ని ప్రచారం చేస్తూ ప్రైవేటు పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు రావాలని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి విశేష కృషి చేశారు. నేటికి కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు నిరంతరంగా కృషి చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫైడ్ ఉన్న ఉపాధ్యాయులు ఉంటారని ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇంగ్లీష్ మీడియం చదువు అందిస్తుందని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు యూనిఫాం నోట్ పుస్తకాలను ప్రభుత్వము ఇస్తూ ఎంతో ప్రోత్సహిస్తుందని ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులను చేర్చి విద్యార్థుల తల్లిదండ్రులు అప్పుల పాలు కావద్దని ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన నాణ్యమైన విద్య అందుతుందని విస్తృతంగా ప్రచారం చేసి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నారు. నేటికీ కూడా ప్రతిరోజు ద్విచక్ర వాహనంతో పట్టణ వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల వ్యాప్తంగా కూడా తిరిగి పేద విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తున్నారు. ఈయన నిరంతరంగా చేస్తున్న కృషికి ఇటు విద్యార్థి అటు ఉపాధ్యాయ సంఘాల నేతల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రాందేవ్ బాబాని కలిసిన సేవ్ ఫౌండేషన్ చైర్మన్ విజయరామ్, సాయి సన్నిధి చైర్మన్ మంచికంటి ధనుంజయ



చింతపల్లి- నేటి ప్రభాత సూర్య (జూన్ 27): శుక్రవారం విజయవాడకు విచ్చేసిన శ్రీ రామ్ దేవ్ బాబాని రైతు సంక్షేమం కోసం దేశీ విత్తనాలతో, గో ఆధారిత వ్యవసాయంతో పండిన పంటలను, గోశాలల అభివృద్ధి కోసం, గో ఉత్పత్తులను పతంజలి సంస్థ ద్వారా ప్రజలకు అందించాలని విజ్ఞప్తి చేసి కొన్ని నమూనాలను శ్రీ రామ్ దేవ్ బాబాకి అందజేసిన సేవ్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ విజయ్ రామ్ కలిశారు. ఆయన వెంట యుగ తులసి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ కె శివ కుమార్, శ్రీ సాయి సన్నిధి చింతపల్లి టెంపుల్ చైర్మన్ ధనుంజయ, శ్రీ కుప్పా శ్రీనివాస్ ప్రసాద్, శ్రీ చంద్ర స్వామి, శ్రీ రమేష్ తదితరుల బృందం పాల్గొన్నారు.

# హెల్మెట్ వాడకంతో కలిగే ప్రయోజనంపై ట్రాఫిక్ పోలీసుల అవగాహన



ఇబ్రహీంపట్నం-నేటి ప్రభాత సూర్య( జూన్ 27) : హెల్మెట్ వాడడం వలన కలిగే ప్రయోజనాలపై మహేశ్వరం ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధి సాగర్ రహదరిపై ట్రాఫిక్ పోలీసులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో చాలా మంది ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వలన ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని అన్నారు. వాహనదారులు అందరూ తప్పక హెల్మెట్ ధరించి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని సూచించారు. అనంతరం సాగర్ రహదారిపై హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న వాహనదారులను ఆపి వారికి ఫైన్ విధించకుండా హెల్మెట్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ సీఐ గురు నాయుడు, ఎస్ఐ సాయినాథ్ గౌడ్, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## ఎలిమినేడు ప్రభుత్వ హాస్పిటల్ కు సౌకర్యాలు కల్పించాలి

అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు మంకాల విజయమ్మ డిమాండ్.



ఇబ్రహీంపట్నం- ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (జూన్ 27): శుక్రవారం మహిళా సంఘం ఆధ్వర్యంలో ఎలిమినేడు ప్రభుత్వ ఆసుపత్రిలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు మంకాల విజయమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రికి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పేదలు వైద్యం కోసం ప్రతిరోజు 70 మంది రోగులు ఎలిమినేడు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్నారు. తుర్కగూడ, కప్పపహాడ్, ఎలిమినేడు, మాదాపురం, జబ్బర్ గూడ, పోచారం గ్రామాల నుంచి వస్తున్నారని తెలిపారు. కానీ వచ్చే రోగులకు బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రికి సరిపడా సిబ్బంది ఉన్న అటెండర్ లేరన్నారు. వెంటనే ఎలిమినేడు ఆసుపత్రికి అటెండర్ ను కేటాయించాలని డిమాండ్ చేశారు. వైద్యం పేదలకు అందరి ద్రాక్షగా మారిందన్నారు. కనుక పేదల కోసం ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలకు సౌకర్యాలు పెంచి ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకం కలిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల కార్యదర్శి దేవరకొండ ఇందిరా పాల్గొనడం జరిగింది.

## అంగన్వాడి సెంటర్ లో చిన్నారులకు అక్షరాభ్యాసం



చింతపల్లి- నేటి ప్రభాత సూర్య (జూన్ 27): చింతపల్లి మండల కేంద్రం అంగన్వాడి సెంటర్ 5 లో శుక్రవారం చిన్నారి ఎండి అజహాన్ కు అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో తల్లి నవ్ సీన్, నానమ్మ సాధేక, సూపర్వైజర్ పార్వతి, అంగన్వాడి టీచర్ పద్మావతి, ఆయా హసీనా అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## బి ఎస్ పి అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శిగా తోపుదుర్తి అంకెకుల్లాయప్ప



అనంతపురం ప్రభాత సూర్య : బహుజన సమాజ్ పార్టీ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మరి ఎంతో నమ్మకంతో తనను నియమించడం జరిగిందని తోపుదుర్తి అం కె కుళ్లాయప్ప శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశా రూ నా మీద ఎంతో నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా తనకు బాధ్యతలను కల్పించిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు యువ నాయకులు రాయలసీమ టైగర్ బందెల గౌతం కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు మరియు నాకు ఇచ్చిన ఈ బాధ్యత ను తూచ తప్పకుండా పాటిస్తూ జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి జిల్లా నాయకుల తో కలసి వారి సలహాలు సూచనల మేరకు అందరిని కలుపుకుని సోదరి భావంతో పార్టీ అభివృద్ధికి నిరంతరం నా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలుపుతూ మరి ముఖ్యంగా తన నియామకానికి అన్ని విధాలుగా సహకరించిన రాష్ట్ర కార్యదర్శులు రాయలసీమ జోనల్ ఇన్చార్జులు గద్దల నాగభూషణంకు చిందనూరు నాగరాజు కు జిల్లా అధ్యక్షులు కాసాని నాగరాజు జిల్లా కమిటీ సభ్యులకు మరియు పార్టీ నాయకులకు మహిళ నాయకురాళ్లకు సీనియర్ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు

## కామ్రేడ్ లక్ష్మన్న స్తూప ఆవిష్కరణను జయప్రదం చేయండి

ఈ నెల 29న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ , మాజీ మంత్రి ఎన్ రఘువీరా రెడ్డి రాక

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్




కళ్యాణదుర్గం ప్రభాత సూర్య : కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సీనియర్ నాయకులు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టియు మాజీ జిల్లా సీనియర్ నాయకులు కామ్రేడ్ లక్ష్మన్న గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థూప ఆవిష్కరణ కార్యక్రమానికి ఈనెల 29న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామకృష్ణ మాజీ మంత్రివర్యులు ఎన్ రఘువీరా రెడ్డి హాజరవుతున్నారని, పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ సహాయ కార్యదర్శి నరసింహులు పిలుపునిచ్చారు. ఈరోజు ఉదయం 11 గంటలకు కళ్యాణదుర్గం పట్టణం అనంతపురం రోడ్డులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బ్రహ్మ సముద్రం మండల కార్యదర్శి నాగరాజు నాయక్, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతు, నాయకులు బుడెన్, రామదాసు తో కలిసి వారు మాట్లాడారు. ఈనెల 29న కుందుర్పి లో మండల కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో కుందుర్పి గ్రామంలో కామ్రేడ్ పి లక్ష్మన్న స్తూప ఆవిష్కరణ, సంస్కరణ సభ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కామ్రేడ్ లక్ష్మన్న విద్యార్థి దశలోనే వామపక్ష భావజాలానికి ఆకర్షితుడై, విద్యార్థి, ఉపాధ్యాయ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారు అన్నారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మాజీ ఎస్టీయూ రాష్ట్ర నాయకులు విజయరామరాజు తో కలిసి అనేక ఉద్యమాలు నిర్మించారు అన్నారు. ఉపాధ్యాయ వృత్తి అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తాలూకా కార్యదర్శిగా, కుందుర్పి మండల ప్రజా పరిషత్ వైస్ ఎంపీపీగా కమ్యూనిస్టు పార్టీ తరఫున ఎన్నికై పనిచేశారు అన్నారు. తను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన వ్యక్తి కామ్రేడ్ లక్ష్మన్న అన్నారు., ఇంతటి మహొన్నత వ్యక్తి కామ్రేడ్ లక్ష్మన్న స్థూపావిష్కరణ సంస్కరణ సభను నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, కవులు, కళాకారు జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## భారాస తప్పిదాల వల్లే తెలంగాణకు తీరని నష్టం



నేరేడుచర్ల, పాలకవీడు, న్యూస్‌టుడే: భారాస ప్రభుత్వ తప్పిదాల వల్లే తెలంగాణకు తీరని నష్టం జరిగిందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జాన్‌పహాడ్ సమీపంలో కృష్ణానదిపై రూ.302 కోట్లతో నిర్మిస్తున్న జవహర్ ఎత్తిపోతల పనులను శుక్రవారం ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌తో కలిసి పరిశీలించి మాట్లాడారు. ఎత్తిపోతల పనులు వేగంగా జరగడం లేదని, ఇలానే చేస్తే సంబంధిత అధికారులు, గుత్తేదారుపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో నీటిపారుదల శాఖ చేసిన అప్పులకే ఏటా రూ.16 వేల కోట్లు వడ్డీ చెల్లిస్తున్నట్లు చెప్పారు. గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహెట్టి వద్ద రూ.38 వేల కోట్లతో బి.ఆర్.అంబేడ్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును ప్రారంభిస్తే.. భారాస ప్రభుత్వం కమీషన్ల కోసం కక్కుర్తి పడి అంచనాలు పెంచి కాళేశ్వరం పేరుతో రూ.లక్ష కోట్లు వెచ్చించి నిర్మిస్తే కుంగిపోయిందని విమర్శించారు. ఆ రూ.62 వేల కోట్లు వెచ్చిస్తే ఎస్ఎల్‌బీసీ, డిండి, పాలమూరు రంగారెడ్డి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, దేవాదుల లాంటి ప్రాజెక్టులన్నీ పూర్తయ్యేవన్నారు. కృష్ణా జలాల కేటాయింపుల్లోనూ గత ప్రభుత్వ వైఫల్యం వల్ల రాష్ట్రానికి అన్యాయం జరిగిందని.. దీనిపై న్యాయం జరిగే వరకు పోరాడతామన్నారు. వీటిపై మాజీ మంత్రి హరీశ్‌రావు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. నీటిపారుదల శాఖలో తాము అధికారంలోకి వచ్చాక 1,100 ఇంజినీర్ల పోస్టులు, 1,800 లష్కర్ల పోస్టులు భర్తీ చేశామన్నారు. కార్యక్రమంలో ఎస్పీ నరసింహ, ఆర్డీవో శ్రీనివాసులు, నీటిపారుదలశాఖ సీఈ రమేశ్‌బాబు, ఎస్ఈ శివ ధర్మతేజ తదితరులు పాల్గొన్నారు.

# జూరాల గేట్ల పునరుద్ధరణకు చర్యలు

నీటిపారుదల శాఖ ఈఎన్సీ సమీక్ష

పరిశీలించనున్న మంత్రి ఉత్తమ్



ధరూరు,: ఇందిరా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో ఇనుప తాళ్లు తెగిన నాలుగు గేట్ల పునరుద్ధరణకు నీటిపారుదలశాఖ చర్యలు చేపట్టింది. ఈ మేరకు శు క్రవారం హైదరాబాద్ జలసౌధలో ఈఎన్సీ అంజద్ హుస్సేన్ ఇంజినీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తాజా పరిస్థితిని అడిగి తెలుసుకోవడంతోపాటు చేపట్టాల్సిన చర్యలపై ఆదేశాలిచ్చారు. మరోవైపు గేట్ల మరమ్మతులపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇంజినీరింగ్ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నట్లు సమాచారం. సమీక్ష సందర్భంగా గేట్ల మరమ్మతులకు ఎదురవుతున్న అడ్డంకులపై వనపర్తి సీఈ ఏఎస్ఎన్‌రెడ్డి, జూరాల ఎస్ఈ, ఈఈలు ఈఎన్సీకి వివరించినట్లు తెలిసింది. మొత్తం గేట్ల మరమ్మతులకు ప్రభుత్వం 2022లోనే రూ.11 కోట్లు కేటాయించినా ఇప్పటి వరకు పనులు పూర్తికాకపోవటానికి గల కారణాలను కూడా వివరించినట్లు సమాచారం. మిగతా గేట్లలో సమస్యలు తలెత్తితే అత్యవసర పరిస్థితిలో తీసుకోవాల్సిన చర్యలపై అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఈఎన్సీ ఆదేశించినట్లు తెలిసింది. సాగునీటి శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఈఎన్సీకి నివేదిక పంపించారు. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శనివారం జూరాలకు రానున్నారు. ఆయనవెంట శాఖ ఉన్నతాధికారులు, క్రస్ట్‌గేట్లకు సంబంధించిన నిపుణులు రానున్నారని సమాచారం. కాగా జూరాల జలాశయంలోకి శుక్రవారం సాయంత్రానికి 1.05 లక్షల క్యూసెక్కుల వరద చేరుతోంది. 12 గేట్లు, జలవిద్యుదుత్పత్తి ద్వారా 1.12 లక్షల క్యూసెక్కులు దిగువకు వదులుతున్నారు.

## అనంతపురం జిల్లాలో భారీ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు

అమరావతి: అనంతపురం జిల్లాలో భారీ పరిశ్రమ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. గిన్‌ఫ్రా ప్రెసిషన్స్ సంస్థ తిమ్మసముద్రంలో పరిశ్రమ ఏర్పాటు చేయనుంది. రూ. 1,150 కోట్లతో బైమాడ్యులర్ ఛార్జ్ సిస్టమ్స్ తయారీ యూనిట్ నెలకొల్పనుంది. ఈ పరిశ్రమకు ఎకరం రూ. 8.30లక్షల చొప్పున 121.53 ఎకరాలు కేటాయిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. భూమి స్వాధీనం చేసుకున్న 14 నెలల్లో ఉత్పత్తి చేపట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. పరిశ్రమ ఏర్పాటుతో 299 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

## అందరికీ అందుబాటులోకి విద్య, వైద్యం.. అదానీ కీలక ఒప్పందం



అదానీ ఫౌండేషన్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజలకు నాణ్యమైన వైద్యం, విద్య అందించడం కోసం మహారాష్ట్రకు చెందిన డీమ్డ్ యూనివర్సిటీ అయిన దత్తా మేఘ్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(డీఎంఐహెచ్ఈఆర్)తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో వైద్య శాస్త్రంలో ఆవిష్కరణలతోపాటు ప్రజలకు అందుబాటులో వైద్యం, విద్య ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. సేవే దైవారాధన అన్న గౌతమ్ అదానీ సిద్ధాంతానికి అనుగుణంగా ఈ ఒప్పందం చేసుకున్నట్లు అదానీ గ్రూప్ పేర్కొంది. దేశం ప్రగతిపథంలో నడవాలంటే నాణ్యమైన వైద్యం, విద్య అందరికీ అందుబాటులోకి తీసుకురావాలన్న ధ్యేయంతో అదానీ గ్రూప్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. మహారాష్ట్రకు చెందిన డీమ్డ్ యూనివర్సిటీ దత్తా మేఘ్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(డీఎంఐహెచ్ఈఆర్) తో కీలక ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు విద్య, వైద్యానికి నైపుణ్య కేంద్రం ఏర్పాటుతో పాటు నూతన ఆవిష్కరణలు, ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించనుంది. డీఎంఐహెచ్ఈఆర్ ప్రస్తుతం 15 విభాగాల్లో 5 సూపర్ స్పెషాలిటీ కోర్సులతో సహా 217 రకాల అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులను అందిస్తోంది. ఈ సంస్థ “టెంపుల్ ఆఫ్ హెల్త్ కేర్” అనే భావనతో సేవ, కరుణ అనే సూత్రాల ఆధారంగా పనిచేస్తోంది. తక్కువ ఖర్చుతో అందరికీ అందుబాటులో ఉండేలా ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడం ఈ కేంద్రం ముఖ్య ఉద్దేశం. ఈ మేరకు అదానీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గౌతమ్ అదానీ మాట్లాడుతూ, “ఇది మాకు ఒక గొప్ప అవకాశం. ఈ ఒప్పందం నూతన ఆవిష్కరణలకు ఒక వేదిక అవుతుంది. మేమంతా కలిసి 2047 నాటికి వికసిత్ భారత్ ను నిర్మిస్తాం అని అన్నారు. ఇక డీఎంఐహెచ్ఈఆర్ వ్యవస్థాపకులు డాక్టర్ మేఘే మాట్లాడుతూ.. “ గత 35 సంవత్సరాలుగా మేము ఒక స్వయం సమృద్ధి గల సమాజాన్ని నిర్మించడానికి కృషి చేస్తున్నాం. ఇది దేశ అభివృద్ధికి ఒక ముఖ్యమైన ముందడుగు అవుతుంది. 2047 నాటికి వికసిత్ భారత్ ను నిర్మించాలనే లక్ష్యాన్ని చేరుకుంటాం” అని అన్నారు. ఈ ఒప్పందం ద్వారా అదానీ ఫౌండేషన్ చేస్తున్న సేవలు మరింతమంది ప్రజలకు చేరి గొప్ప ఫలితాన్ని అందిస్తాయని నిపుణులు ఆశిస్తున్నారు. ఈ నైపుణ్య కేంద్రం ద్వారా వైద్య విద్య మరింత అందుబాటులోకి వస్తుందని, తద్వారా దేశ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఢాకాలో దుర్గా మాత ఆలయం కూల్చివేత.. భారత్ నుంచి తీవ్ర స్పందన..




బంగ్లాదేశ్‌లో మైనారిటీలు ముఖ్యంగా హిందువుల పట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది. తాజాగా, ఆ దేశ రాజధానిలో దుర్గా మాత ఆలయాన్ని కూల్చివేశారు. బంగ్లాదేశ్‌లో మైనారిటీల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై భారత్ నుంచి తీవ్ర ప్రతిస్పందన వచ్చింది. మరోవైపు, బంగ్లాదేశ్ అధికారులు ఈ చర్యను సమర్థించారు. ఆలయం తాత్కాలిక నిర్మాణం అని, చట్టవిరుద్ధంగా నిర్మించారని పేర్కొన్నారు.“ఢాకాలోని ఖిలే?త్ లోని దుర్గా ఆలయాన్ని కూల్చివేయాలని అరాచకవాదులు నినాదాలు చేస్తున్నారని మేము అర్థం చేసుకున్నాము. తాత్కాలిక ప్రభుత్వం, ఆలయానికి భద్రత కల్పించడానికి బదులుగా, ఈ సంఘటన అక్రమ భూ వినియోగం కేసుగా చిత్రీకరించి, ఆలయాన్ని నాశనం చేశారు” అని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అన్నారు. “ దీని ఫలితంగా దేవతను మరో ప్రదేశానికి తరలించే ముందు నష్టం వాటిల్లింది. బంగ్లాదేశ్ లో ఇలాంటి పునరావృతం కావడం పట్ల మేము నిరాశ చెందాము. హిందువులను, వారి ఆస్తులను మరియు వారి మత సంస్థలను రక్షించడం బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ బాధ్యత అని నేను నొక్కి చెబుతున్నాను” అని జైస్వాల్ అన్నారు.

### ర్రయితే పాకిస్తాన్ సచ్చిపోయేదే.. చివరి నిమిషంలో ఇండియన్ నేవీ దాడులు ఆపేసింది..

గతేడాది ఆగస్టులో షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేసి భారత్ పారిపోయి వచ్చారు. ఆ తర్వాత మహ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి హిందువుల ఆస్తులు, ఆలయాలు, వ్యాపారాలను లక్ష్యంగా చేసుకుంటూ మతఛాందసవాదులు దాడులకు పాల్పడుతున్నారు. పలు సందర్భాల్లో భారత్ తమ ఆందోళన వ్యక్తం చేసింది. బ్యాంకాక్‌లో జరిగిన బిమ్స్‌టెక్ శిఖరాగ్ర సమావేశంలో ఇద్దరు నాయకుల మధ్య జరిగిన సమావేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, యూనస్‌తో ఈ అంశాన్ని లేవనెత్తారు. ఆలయాన్ని కూల్చివేయాలని మతోన్మాదులు డిమాండ్ చేసిన కొన్ని రోజుల్లోనే దుర్గా ఆలయాన్ని కూల్చేవారు. మూడు రోజుల్లోనే కూల్చివేత జరిగింది. పోలీసులు, సైనిక సిబ్బంది సహాయంతో బంగ్లాదేశ్ రైల్వే అధికారులు కూల్చివేతను నిర్వహించారు. ఖిల్‌ఖేట్ సర్బోజానిన్ శ్రీ శ్రీ దుర్గా మందిర్ రైల్వే భూమిలో అక్రమంగా నిర్మించబడినందున దానిని కూల్చివేశారని బంగ్లాదేశ్ రైల్వే అధికారులు చెబుతున్నారు.

## నాలుగో రోజూ ముందుకే.. 84వేలు పైకి సెన్సెక్స్




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగో రోజూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ కొనుగోళ్లు కొనసాగుతాయన్న అంచ నాలతో సూచీల లాభాల జోరు కొనసాగింది .ముఖ్యంగా ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ షేర్లలో కొనుగోళ్లు సూచీలను ముందుకు నడిపించాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ మళ్లీ 84 వేల మార్కు దాటగా.. నిఫ్టీ 25,600 ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 83,774.45 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,755.87) ఫ్లాట్‌గా ప్రారంభమైంది. ఆరంభంలో స్వల్ప ఒడుదొడుకులు ఎదుర్కొన్న సూచీ.. తర్వాత లాభాల్లోకి వెళ్లింది. ఇంట్రాడేలో 84,089.35 వద్ద గరిష్ఠాన్ని తాకి చివరికి 303 పాయింట్ల లాభంతో 84,058.90 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 88.80 పాయింట్ల లాభంతో 25,637.80 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.48గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఏషియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ట్రెంట్, ఎటర్నల్, యాక్సిస్ బ్యాంక్, టైటాన్, టెక్ మహీంద్రా షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ 68.32 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,300 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## పంజాబ్‌లో కలకలం.. గ్యాంగ్‌స్టర్ తల్లి దారుణ హత్య

కాల్పుల కలకలం రేపింది. గ్యాంగ్‌స్టర్ జగ్గూ భగవాన్ పురియా ( తల్లి హర్జీత్ కౌర్ దారుణ హత్యకు గురయ్యారుకారులో ఉన్న ఆమెపై గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపి అక్కడి నుంచి పరారయ్యారు. బటాలా నగరంలో గురువారం ఈ ఘటన చోటు చేసుకుంది. సివిల్ లైన్స్ ప్రాంతంలోని ఖాడియన్ రోడ్డులో గురువారం రాత్రి 9:30 గంటల ప్రాంతంలో హర్జిత్ కౌర్ కారులో కూర్చొని ఉన్నారు. ఆ సమయంలో బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఆమెపై కాల్పులు జరిపి అక్కడి నుంచి పరారయ్యారు. వెంటనే ఆమెను అమృత్‌సర్‌లోని ఆసుపత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయినట్లు ఓ సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. కాల్పులు జరిపిన ఇద్దరు వ్యక్తుల కోసం గాలింపు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. హంతకులను పట్టుకునేందుకు బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# మంత్రి సీతక్కకు మావోయిస్టుల వార్నింగ్.. లేఖపై స్పందించిన మంత్రి

మంత్రి సీతక్కకు మావోయిస్టులు హెచ్చరికలు పంపారు. సీతక్కకు వార్నింగ్ ఇస్తూ మావోయిస్టులు లేఖ విడుదల చేశారు. ఆదివాసీలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసినా..మంత్రి సీతక్క మౌనంగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు మావోలు. ములుగు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులను పోలీసులు, అటవీ శాఖ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని.. ఈ అంశంపై మంత్రి సీతక్క మాట్లాడటం లేదని విమర్శించారు.

### టీజీఈఏపీ సెట్ కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదల.. పూర్తి వివరాలు ఇవే

కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన పెసా, 1/70 చట్టాలను మంత్రి సీతక్క మరచిపోయారా%ొ%? అంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కులకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్కదేనని మావోయిస్టులు స్పష్టం చేశారు. జీవో నెంబర్. 49తో కుమురం భీమ్ జిల్లాలోని 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించాలని ప్రభుత్వం చూస్తోందని.. జీవో కారణంగా రాష్ట్రంలో మూడు జిల్లాలు కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జీవోను వెంటనే రద్దు చేయాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ.. మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరిట లేఖ విడుదల చేశారు.

### : మంచు ఫ్యామిలీకి కలిసొచ్చిన ఏడాది..!

మావోయిస్టుల లేఖపై మంత్రి సీతక్క స్పందించారు. ఆ లేఖ మావోయిస్టు పార్టీ ఇచ్చిందా? లేదా? అన్న దానిపై స్పష్టత లేదన్నారు. అయితే లేఖలో లేని అంశాలపై ఒక రాజకీయ పార్టీ, పత్రికలు, మీడియా సంస్థలు సొంత వ్యాఖ్యానాలు చేస్తున్నాయి.. మహిళ అని చూడకుండా అసభ్య పదజాలాన్ని వాడుతూ తమ రాజకీయ కక్షను తీర్చుకుంటున్నాయి. మహిళపై అసభ్య పదజాలాన్ని వినియోగించడం ఆవేదన కలిగిస్తోంది. ఒక మహిళను పట్టుకుని సిగ్గులేదా అని రాయడం బాధేసింది. నేను ఎన్నడూ ప్రజలకు దూరంగా లేను.. వారంలో రెండు మూడు రోజులు ములుగు, ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నాను.. నన్ను ఎన్నికల్లో ఓడించాలని ఎన్నో శక్తులు పనిచేశాయి.. అవే శక్తులు ఇప్పుడు నన్ను టార్గెట్ చేస్తున్నాయి..

### టిడ్కో ఇళ్లపై గుడ్‌న్యూస్ చెప్పిన మంత్రి..

ఒక కోయ మహిళలకు జనరల్ పోర్ట్ ఫోలియో దక్కడాన్ని జీర్ణించుకోలేకపోతున్నాయి.. 75 సంవత్సరాల్లో మొట్టమొదటిసారిగా ఒక కోయ మహిళకు జనరల్ పదవి వస్తే సహించలేకపోతున్నారు.. నా వ్యక్తి గత ప్రతిష్టతను దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. జీవో 49 తో అడవి బిడ్డలు నష్టపోతారని ఆ జీవోను వ్యతిరేకించాను.



మా జీవితాలకు గొడ్డలి పెట్టు లాంటి జీవోను రద్దు చేయాలని కోరాను.. గిరిజన సంక్షేమ మంత్రి కాకున్నా..పార్టీలకు అతీతంగా ఎస్టీ ఎమ్మెల్యేలందరితో సమావేశమై జీవో 49 ను రద్దు చేయాలని తీర్మాణించాము.. ఏ హోదాలో, ఏ స్థాయిలో ఉన్నా నేను ఆదివాసి అడవి బిడ్డనే.. వారి సంక్షేమం, అభివృద్ధి కోసమే నా జీవితం అంకితం.. ఆదివాసీలు, అణగారిన వర్గాల కోసం విపక్షంలో ఉన్నప్పుడు పోరాటాలు చేశాను..

### ‘55 ముక్కలుగా నరుకుతా”.. భర్తను బెదిరించిన ప్రేమలో మునిగిన భార్య

అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదివాసులకు మేలు చేసేలా అధికారాన్ని వినియోగిస్తున్నాను. అడవి బిడ్డల పట్ల అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని అటవీశాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లారు.. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం ఘటనలు మా దృష్టికి రాగానే అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో, ప్రిన్స్ పల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ %-% పీసీసీఎఫ్ సువర్ణ తో స్వయంగా మాట్లాడాను.. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలకు జరగకుండా చర్యలు చేపడుతామని వారు హామీ ఇచ్చారు.. ప్రతిపక్షంలోనైన అధికార పక్షంలోనైనా నాదొకటే నినాదం.. కొత్త అడవి కొట్టొద్దు.. పాత అడవిని వదిలిపెట్టొదు అన్నదే నా విధానం..

అప్పుడైనా ఇప్పుడైనా అదే నా పోరాటం.. నా నియోజకర్గంలో కొంతమంది అటవీ అధికారులు ఆదివాసి గుడిసెల మీద దాడి చేశారు..

### కాళ్లు పట్టుకున్నా కనికరించలేదు.. పెళ్లి తిరస్కరించినందుకు లా విద్యార్థినిపై గ్యాంగ్ రేప్..

ఘటన నా దృష్టికి రాగానే అధికారులకు ఫోన్ చేసి వెనక్కు పంపించి వేశాను.. సొంత నిర్ణయాలతో అధికారులు తప్పు చేస్తే చర్యలు తీసుకుంటాము.. ప్రజలకు న్యాయం చేస్తున్నాం%ొ% ఎక్కడ కూడా మా బాధ్యతలను విస్మరించలేదు.. ఆదివాసులు, అట్టడుగు వర్గాలు, కష్టాల్లో ఉన్న ప్రజల కోసం నిలబడతాం.. బీఆర్ఎస్ హయాంలో ఆదివాసులపై దాడులు చేశారు..ఇప్పుడు లేని ప్రేమ ఒలక బోస్తున్నారు.. చంటి పిల్లల తల్లులను జైల్లో పెట్టారు.. చెట్లకు కట్టేసి కొట్టారు%ొ%ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారు.. పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు పోడు సమస్యలను పరిష్కరించలేదు.. మీ హయంలో అడవిబిడ్డలకు ఇండ్లు ఇస్తే సమస్యలే ఉత్పన్నం కాకపోవు.. ఒక ఆదివాసి బిడ్డను టార్గెట్ చేశామని సంబరపడుతున్నారు..

### ‘55 ముక్కలుగా నరుకుతా”.. భర్తను బెదిరించిన ప్రేమలో మునిగిన భార్య

మావోయిస్టుల లేఖను అడ్డం పెట్టుకొని నన్ను అవమానిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు.. నన్ను ఓడించేందుకు వంద కోట్లు ఖర్చు చేశారు.. అయినా ములుగు ప్రజలు నాకు రికార్డు మెజార్టీ ఇచ్చారు.. ప్రజలిచ్చిన మంత్రి పదవితో ఏజెన్సీ ప్రజలు, పేదలను అభివృద్ధి పరుస్తున్నాము.. దేశంలో, రాష్ట్రంలో ఆదివాసీలు, బడుగు బలహీన వర్గాల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలుస్తోంది.. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజ్యాంగంలో అనేక హక్కులు అధికారాలు పొందుపరచడంలో నెహ్రూ అంబేద్కర్ గారు ఎంతో కృషి చేసారు.. వారి వల్లే మాకు హక్కులు దక్కాయి..వాటిని పరిరక్షణలో ఎప్పుడూ ముందుంటాను అని సీతక్క తెలిపారు.

## ముంబై పోర్ట్‌కు వచ్చిన పెద్ద షిప్.. అందులో 39 పాకిస్థాన్ కంటైనర్లు..! ఓపెన్ చేసి చూడగా అధికారులు షాక్..

పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. భారత ప్రభుత్వం పాకిస్థాన్‌పై పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ఎన్ని ఆంక్షలు ఉన్నప్పటికీ.. పాక్‌తో కొంతమంది దొంగతనంగా వ్యాపారం సాగిస్తున్నారు. తాజాగా నవీ ముంబైలోని పోర్టులో ఓ భారీ షిప్ వచ్చింది. అందులో ఏకంగా 39 భారీ కంటైనర్లు పాకిస్థాన్‌కు చెందినవిగా అధికారులు గుర్తించారు. పూర్తి వివరాలు చూస్తే.. అక్రమ వ్యాపారం నియంత్రణలో భాగంగా డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (%ఆ=×%) నవీ ముంబైలోని నవా షెవా ఓడరేవులో పాకిస్తాన్ నుండి వచ్చిన వస్తువులతో నిండిన 39 కంటైనర్లను స్వాధీనం చేసుకుంది. 1,115 మెట్రిక్ టన్నులు ఉన్న ఈ కంటైనర్లు సుమారు రూ. 9 కోట్ల విలువైనవిగా అధికారులు అంచనా వేశారు. పాకిస్తాన్ నుండి దిగుమతి చేసుకుంటున్న నిషేధిత వస్తువులను థర్డ్ పార్టీ కంట్రీస్ నుంచి ఇండియాలోకి దిగుమతి చేసుకునే ప్రయత్నం జరిగింది. ప్రధానంగా దుబాయ్, యూఏఈ ద్వారా అడ్డుకునేందుకు “ఆపరేషన్ డీప్ మానిఫెస్ట్” అనే కోడ్‌నేమ్‌తో కూడిన ఈ హై-స్టేక్స్ ఆపరేషన్ ప్రారంభించారు అధికారులు. ఈ ఆపరేషన్‌లో భాగంగానే ఈ కంటైనర్లు పట్టుబడ్డాయి.

### దిగుమతి విధానాన్ని ఉల్లంఘించి..

ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారిక ప్రకటన ప్రకారం.. స్వాధీనం చేసుకున్న వస్తువులు భారతదేశ దిగుమతి విధానాన్ని స్పష్టంగా ఉల్లంఘించాయి, ఇది పాకిస్తాన్ మూలాల ఉత్పత్తులను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా దిగుమతి చేసుకోవడం, రవాణా చేయడాన్ని స్పష్టంగా నిషేధిస్తుంది. దిగుమతి చేసుకునే సంస్థ భాగస్వాములలో ఒకరిని గురువారం అరెస్టు చేసినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. పహల్గామ్ ఉగ్రవాద దాడుల తర్వాత, ప్రభుత్వం మే 2, 2025 నుండి పాకిస్తాన్‌లో ఉత్పత్తి అయిన లేదా ఎగుమతి చేసిన వస్తువుల ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా దిగుమతి చేసుకోవడం లేదా రవాణా



చేయడంపై సమగ్ర నిషేధం విధించింది. గతంలో, అటువంటి వస్తువులు 200 శాతం కస్టమ్స్ సుంకానికి లోబడి ఉండేవి. అయితే ఇన్ని కఠినమైన ఆంక్షలు ఉన్నప్పటికీ కొంతమంది దిగుమతిదారులు వస్తువుల మూలాన్ని తప్పుగా పేర్కొని, సంబంధిత షిప్పింగ్ పత్రాలను తారుమారు చేస్తూ ప్రభుత్వాన్ని మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆరోపించింది. “రెండు వేర్వేరు సందర్భాలలో ఈ సరుకులను నవా షెవా పోర్టులో స్వాధీనం చేసుకున్నారు. ఈ సరుకులను %ఖాజు%-మూలం అని తప్పుగా పేర్కొన్నారు. కానీ, నిజానికి అవి పాకిస్థాన్ వస్తువులు. భారతదేశంలోకి దిగుమతి చేసుకోవడానికి దుబాయ్ నుంచి వచ్చాయని దర్యాప్తులో తేలింది” అని ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటనలో పేర్కొంది.

### కరాచీ టూ ఇండియా వయా దుబాయ్..

దర్యాప్తులో ఈ వస్తువులను మొదట పాకిస్తాన్ నుండి దుబాయ్‌కు ఒక సెట్ కంటైనర్లు, ఓడలపై రవాణా చేశారని, ఆ తర్వాత భారతదేశానికి వెళ్లే మరొక సెట్ కంటైనర్లు, ఓడలకు బదిలీ చేశారని తేలింది. ఇప్పటివరకు నిర్వహించిన దర్యాప్తులో సేకరించిన పత్రాల విశ్లేషణ, వస్తువులను మరింత పరిశీలించినప్పుడు పాకిస్తాన్‌లోని కరాచీ ఓడరేవు నుండి కార్గో తరలింపు మార్గాలు, దుబాయ్‌లోని జాబెల్ అలీ ఓడరేవు వద్ద భారత ఓడరేవులకు వెళ్లే మార్గంలో ట్రాన్స్‌షిప్‌మెంట్‌లు బయటపడ్డాయి. పాకిస్తాన్ సంస్థలతో డబ్బు బదిలీలు/ఆర్థిక సంబంధాలను కూడా అధికారులు గుర్తించారు. ఇది అక్రమ ఆర్థిక ప్రవాహాల గురించి తీవ్రమైన ఆందోళనలను రేకెత్తించింది. “ఈ మొత్తం కార్యనిర్వహణ విధానం పాకిస్తాన్, యూఏఈ జాతీయులతో కూడిన సంక్లిష్టమైన లావాదేవీల వెబ్ ద్వారా నిర్వహించారు. ఇది వస్తువుల నిజమైన మూలాన్ని, అంటే పాకిస్తాన్‌ను అస్పష్టం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది” అని ఆర్థిక మంత్రిత్వ శాఖ జోడించింది.

## జగన్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు కీలక వ్యాఖ్యలు




రెంటపాళ్ల పర్యటన కేసులో వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ విచారణ సందర్భంగా ఏపీ హైకోర్టు ఇవాళ కీలక వ్యాఖ్యలు చేసింది. కారు ప్రమాదం జరిగితే.. కారులో ఉన్నవాళ్లపై కేసు ఎలా పెడతారు? అంటూ పోలీసులను నిలదీసింది. అలాగే ఈ కేసులో తదుపరి విచారణ జరిగేదాకా ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేసింది. జూన్ 18వ తేదీన పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల పర్యటన సందర్భంగా సింగయ్య అనే వైఎస్సార్‌సీపీ కార్యకర్త మరణించాడు. జగన్ కాన్వాయ్ వల్లే అతను మరణించాడని కేసు నమోదు చేసిన నల్లపాడు పోలీసులు.. నిందితుల జాబితాలో ఆయన పేరును కూడా చేర్చారు. అయితే రాజకీయ ప్రతీకారంతోనే తనపై కేసు నమోదు చేశారని, ప్రజల్ని కలవకుండా అడ్డుకునేందుకే ఈ ప్రయత్నమని పేర్కొంటూ వైఎస్ జగన్ క్వాష్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌తో పాటు ఇదే కేసులో వైఎస్సార్‌సీపీ నేతలు వేసిన మరో నాలుగు క్వాష్ పిటిషన్లను కలిపి హైకోర్టు ఇవాళ విచారణ జరిపింది. “కారు ప్రమాదం జరిగితే కారులో ఉన్నవాళ్లపై ఎలా కేసు పెడతారు?. ప్రమాదానికి ప్రయాణికులను ఎలా బాధ్యుల్ని చేస్తారు?. అన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ కుంభమేళాలో తొక్కిసలాట ఘటన జరిగింది కదా” అని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఈ క్రమంలో వాదనలు వినిపించేందుకు ప్రభుత్వ లాయర్ మరింత గడువు కోరగా.. తదుపరి విచారణను మంగళవారానికి(జులై 1వ తేదీకి) వాయిదా వేసింది. అప్పటిదాకా నిందితులపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.

### జగన్ క్వాష్ పిటిషన్‌లో ఏముందంటే..

మృతుడి భార్య లూర్దు మేరీ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా బీఎన్ఎస్ (భారతీయ న్యాయ సంహిత) సెక్షన్ 106(1) (నిర్లక్ష్యం కారణంగా చావుకు కారకులు) ప్రకారం మొదట కేసు నమోదు చేశారు. ఆ తర్వాత ఎందుకనో.. బీఎన్ఎస్ సెక్షన్ 105 (హత్య కిందకు రాని కల్పబుల్ హొమిసైడ్), 49 (నేరానికి ప్రేరేపించడం) సెక్షన్లుగా మార్చారు. మృతుడు సింగయ్య గాయాలను చూస్తే అతడు ఆ వాహనం కిందపడి నలిగినట్లు లేదని.. పోలీసుల వాదన నమ్మదగినదిగా లేదు. ప్రమాదానికి టాటా సఫారీ వాహనం కారణమని మొదట్లో పోలీసులు తెలిపారు. ఆ వాహన యజమానిని, డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని వారి వాంగ్మూలాలను నమోదు చేసి, పూచీకత్తు తీసుకున్నాక బెయిల్‌పై విడుదల చేశారు. కాన్వాయ్‌లోని గుర్తుతెలియని వాహనం సింగయ్యను ఢీకొన్నట్లు గుంటూరు ఎస్పీ స్వయంగా ప్రకటించారు. నా పర్యటన(రెంటపాళ్ల) వివరాలను పోలీసులకు ముందుగానే అందజేసినా.. తగిన భద్రత కల్పించడంలో విఫలమయ్యారు. ప్రజలను కలవకుండా అడ్డుకోవాలనే రాష్ట్రప్రభుత్వం ఈ కేసు పెట్టింది. పై అంశాలను పరిగణనలోకి తీసుకొని నాపై నమోదుచేసిన కేసును కొట్టేయాలి

# మహిళలకు షాక్..
# మరోసారి పెరిగిన బంగారం ధరలు



: బంగారం ధరలు మరోసారి పెరిగాయి. శుక్రవారం స్వల్పంగా పెరుగుదల నమోదు చేశాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటన్న నిర్ణయాల వల్ల బంగారం ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయి.దిగుమతి సుంకాలను ట్రంప్ భారీగా పెంచారు. దీంతో ఇన్వెస్టర్లు ఒక్కసారి బంగారం వైపు మొగ్గు చూపుతుండటంతో బంగారం ధర రోజు రోజుకు పెరుగుతుంది.ప్రపంచ ధరల్లో మార్పులు, కేంద్ర బ్యాంకు బంగారం నిల్వ, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, ఆభరణాల మార్కెట్లు వంటి అనేక అంతర్జాతీయ అంశాల ద్వారా ఇవి ప్రభావితం అవుతున్నాయి. గత కొన్ని ఏళ్లుగా హైరదాబాద్ నగరంలో బంగారం ధరలు స్థిరంగా ఉండటం లేదు. గత ఏడాదితో పోలిస్తే భారీగానే పెరుగుతూ వస్తోంది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండవసారి పగ్గాలు చేపట్టిన తర్వాత బంగారం ధర పెరిగింది. ఆయన తీసుకుంటున్న వరుస సంచలన నిర్ణయాలతో అంతర్జాతీయ మార్కెట్లు బెంబేలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మదుపరులంతా బంగారం ను సురక్షిత పెట్టుబడిగా భావిస్తున్నారు. దిగుమతి సుంకాలను ట్రంప్ భారీగా పెంచేశారు. దీంతో ఇన్వెస్టర్లంతా ఒక్కసారిగా బంగారం వైపు మొగ్గు చూపుతుండటంతో బంగారం ధర రోజు రోజుకు పెరుగుతోంది.ఇక హైదరాబాద్ లో 22 క్యారెట్ల బంగారం గ్రాముకు రూపాయి పెరిగింది 10 గ్రాముల ధర రూ. 83,110గా ఉంది. 24క్యారెట్ల బంగారం గ్రాముకు రూపాయి పెరిగి 10 గ్రాములకు ధర రూ. 90., 670గా నమోదు అయ్యింది.

దేశవ్యాప్తంగా బంగారం ధరలు:

కోల్‌కతా- రూ.83,110, రూ.90,670

చెన్నై- రూ.83,110, రూ.90,670

బెంగళూరు- రూ.83,110, రూ.90,670


పుణె- రూ.రూ.83,110, రూ.90,720

# రూ.లక్షలు పలికిన నీలి పక్షి



## 'ట్విటర్ పిట్ట' వేలం.. భారీ ధర పలికిన లోగో

ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విటర్(ప్రస్తుతం 'ఎక్స్').. ఈ పేరు వినగానే మొదటి గుర్తుకొచ్చేంది దాని ఫేమస్ బర్డ్ లోగో. అదేనండి 'ట్విటర్ పిట్ట'.ట్విటర్‌ను ఎలాన్ మస్క్ కొనుగోలు చేసిన తర్వాత దాని పేరును 'ఎక్స్'గా మార్చి శాన్ ఫ్రాన్సిస్కో ప్రధాన కార్యాలయం నుంచి పాత బర్డ్ లోగోను తొలగించారు. ఇప్పుడా బర్డ్ లోగోను వేలానికి ఉంచగా భారీ ధర పలికింది.ట్విటర్ బర్డ్ లోగోను ఆర్ఆర్ ఆక్షన్ అనే సంస్థ ద్వారా వేలంలో అమ్మకానికి పెట్టారు. ఈ వేలంలో 34,375 డాలర్లకు (భారతీయ కరెన్సీలో సుమారు రూ.30 లక్షలు) అజ్ఞాత వ్యక్తి దీన్ని కొనుగోలు చేశారు. 12 అడుగులు 9 అడుగులు (3.7 మీటర్లు 2.7 మీటర్లు) కొలతలు, 560 పౌండ్ల (254 కిలోలు) బరువు ఉన్న ఈ బర్డ్ లోగో 34,375 డాలర్లకు అమ్ముడుపోయిందని ఆర్ఆర్ ఆక్షన్ తెలిపింది. అయితే కొన్నదెవరనేది మాత్రం వెల్లడించలేదు.ట్విటర్‌ను 2022లో టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ కొనుగోలు చేశారు. దీని కోసం ఆయన 44 బిలియన్ డాలర్లు చెల్లించారు. అయితే, కొనుగోలు తర్వాత ప్రకటనలను నిలుపుకోవడంలో ట్విటర్ ఇబ్బందులను ఎదుర్కొంది. దీంతో ఇందులో ఫిడిలిటీ ఇన్వెస్ట్‌మెంట్లతో సహా ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను గణనీయంగా వెనక్కితీసుకున్నారు. ట్విటర్‌ను 'ఎవ్రీథింగ్ యాప్'గా మార్చాలన్న లక్ష్యంతో దీన్ని ఆయన 'ఎక్స్'గా మార్చేశారు. ట్విటర్‌ను 'ఎక్స్'గా మార్చేసిన తర్వాత పాత లోగోలు, జ్ఞాపికలు, ఆఫీస్ ఫర్నిచర్, కిచెన్వేర్ వంటి పలు వస్తువులను మస్క్ ఇప్పటికే వేలంలో విక్రయించేశారు. ఇలా వేలంలో భారీ ధరలు పలికిన ఇతర టెక్ వస్తువులలో యాపిల్ కంప్యూటర్ సంస్థకు చెందిన పలు వస్తువులు ఉన్నాయి. వీటిలో యాక్సెసరీస్ తో కూడిన యాపిల్ -1 కంప్యూటర్ 3,75,000 డాలర్లు, 1976 లో స్టీవ్ జాబ్స్ సంతకం చేసిన చెక్కు 1,12,054 డాలర్లు, మొదటి తరం 4 జీబీ ఐఫోన్ 87,514 డాలర్లు ధర పలికాయి.



# బంపర్ ఆఫర్ రూ. 11 కే విమానం టికెట్..
# హైదరాబాద్ నుంచే జర్నీ



: విమాన ప్రయాణం చేయాలని భావించే వారికి అదిరిపోయే న్యూస్. బెస్ట్ డీల్ అందుబాటులో





ఉంది. తక్కువ ధరకే విమాన టికెట్లను పొందవచ్చు.ఎలా అనుకుంటున్నారా. అయితే ఈ విషయం తెలుసుకోవాల్సిందే. వియయాత్రంకు టూర్ ప్లాన్ చేసుకుంటున్న హైదరాబాదీలకు ఇది నిజంగా శుభవార్తే అని చెప్పవచ్చు. వియాత్నంకు ప్రముఖ విమానయాన సంస్థ వియట్ జెట్ హైదరాబాద్ నుంచి హెూచిమిన్ నగరానికి ప్రత్యక్ష విమానాన్ని ప్రారంభించనుంది. మార్చి 18 నుంచి ఈ సర్వీసులను ప్రారంభం కానున్నాయి. కొన్ని కండిషన్స్ తో కూడిన ఎకానమీ క్లాస్ వన్ వే టికెట్ ధర రూ 11 నుంచి ప్రారంభం అవుతుంది. దీనికి ట్యాన్స్ అదనంగా ఉంటాయి. విమానాలు వారానికి రెండుసార్లు మంగళవారం, శనివారం ఉంటాయి. సాధారణంగా రూ. 11 నుంచి విమా ఛార్జీకి అదనంగా ప్రయాణికుడు సౌకర్య రుసుము, ఏవియేషన్ సెక్యూరిటీ రుసుము, ప్యాసింజర్ సర్వీస్ ఫీజు, యూజర్ డెవలప్ మెంట్ ఫీజు, జీఎస్టీ మొదలైనవి చెల్లించాలి.ఈ ఛార్జీలు అన్నీ కూడా ప్రయాణికులు ప్రయాణించే ఎయిర్ పోర్టు నుంచి తుది టికెట్ ధరకు జోడిస్తారు. ప్రస్తుత సందర్భంలో ప్రయాణికుడు తిరుగు ప్రయాణ ఛార్జీని సాధారణ ధరకు కొనుగోలు చేయాలి. అందువల్ల ప్యాసింజర్లు ఈ విషయాన్ని ముందే గ్రహించాలి. వియట్ జెట్ ఎయిర్ లైన్ మార్చి 24 వరకు హైదరాబాద్ నుంచి హెూచిమిన్ బెంగళూరు హెూచిమిన్ మార్గాల కోసం రెండు ప్రత్యేక ప్రమోషన్స్ నిర్వహిస్తోంది. మొదటి ఆఫర్ కింద రూ. 11 ప్రారంభ ధరతో టికెట్ తీసుకోవచ్చు. దీనికి ట్యాక్స్ లు ఇతర ఫీజులు అదనంగా ఉంటాయి. ఆఫర్ లో భాగంగా టికెట్లు బుక్ చేసుకుంటే జూన్ 1 నుంచి అక్టోబర్ 15 మధ్య జర్నీ చేయవచ్చు. ప్రభుత్వ సెలవులు, ఎక్కువ డిమాండ్ ఉన్న సమయంలో ఆఫర్ వర్తించదు.రెండవ ఆఫర్ విషయానికి వస్తే ఇది భారత్ వియాత్నం మార్గాల్లో



ప్రయాణికులు 20శాతం వరకు డిస్కౌంట్ పొందవచ్చు. ఆఫర్ లో భాగంగా టికెట్లు బుక్ చేసుకున్నవారు ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు ప్రయా ణించవచ్చు. విమాన టికెట్లను బుక్ చేసుకునేందుకు కస్టమర్ హెూలీ ఇండియా ప్రోమో కోడ్ ను ఉపయోగించాలి. టిక్కెట్లు, ఇతర వివరాలు అధికారిక వెబ్ సైట్లో, వియట్ జెట్ ఎయిర్ మొబైల్ యాప్స్ అందుబాటులో ఉన్నాయి.

# టెస్లా కీలక నిర్ణయం: వేలాది కార్లపై ఎఫెక్ట్

అమెరికన్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా .. తన 'సైబర్ ట్రక్' కార్లకు రీకాల్ ప్రకటించింది. ఇప్పటి వరకు డెలివరీ చేసిన అన్ని సైబర్ ట్రక్కులలోనూ సమస్య ఉందని గుర్తించడంతో ఈ రీకాల్ ప్రకటించింది. ఈ ప్రభావానికి 46,000 కంటే ఎక్కువ కార్లు ప్రభావితమయ్యాయి. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు.. బాహ్య ప్యానెల్ విడిపోతుందనే ఆందోళనల కారణంగా ఈ రీకాల్ ప్రకటించడం జరిగింద 'నేషనల్ హైవే ట్రాఫిక్ సేఫ్టీ అడ్మినిస్ట్రేషన్' వెల్లడించింది. మే 19 నుంచి వాహన యజమానులకు మెయిల్ ద్వారా రీకాల్ విషయాన్ని కంపెనీ తెలియజేయనుంది. టెస్లా సైబర్ ట్రక్ వెలుపలి భాగంలో ఉన్న స్టెయిన్‌లెస్ స్టీల్ ట్రిమ్ ప్యానెల్ విడిపోయే అవకాశం ఉంది. దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కాబట్టి ఈ సమస్యను పరిష్కరించడానికి కంపెనీ సన్నద్ధమైంది. దీనికోసం వాహనదారులు డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదు. సంస్థ సర్వీస్ సెంటర్లలో ఉచితంగా భర్తీ చేస్తామని ఆటోమేకర్ కస్టమర్లకు హామీ ఇచ్చింది. టెస్లా.. తన సైబర్ ట్రక్ కోసం రీకాల్ ప్రకటించడం ఇదే మొదటిసారి కాదు. యాక్సిలరేటర్ పెడల్ ఇరుక్కుపోవడం, డ్రైవ్ పవర్ కోల్పోవడం, లోపభూయిష్ట విండ్‌షీల్డ్ వైపర్‌లు, ఎలక్ట్రిక్ ఇన్వర్టర్ సమస్య వంటి కారణాలతో 15 నెలల్లో పలుమార్లు రీకాల్ ప్రకటించింది. ఇప్పుడు తాజాగా మరోమారు ఈ రీకాల్ ప్రకటించడం గమనార్హం.




# మండే వేసవిలో బెస్ట్ కూలింగ్ ఇచ్చే ఏసీలు ఇవే.. తక్కువ ధర.. ఎక్కువ నాణ్యత..





బ్లూ స్టార్ 1 టన్ 3 స్టార్, వైఫై స్మార్ట్ ఇన్వర్టర్ స్ప్లింట్ ఏసీ.. మండే వేసవి మంచి కంఫర్ట్ కావాలంటే ఈ ఏసీని కొనుగోలు చేయాల్సిందే. ఫాస్ట్ కూలింగ్ సామర్థ్యంతో ఇది వస్తుంది. రిమోట్ తో దీనిని ఆపరేట్ చేయొచ్చు. ఏఐ ప్రో టెక్నాలజీతో అవసరమైన కూలింగ్ ను అందిస్తుంది. దీని ధర అమెజాన్ ప్లాట్ ఫారంలో రూ. 32,990గా ఉంది. బ్లూ స్టార్ 1 టన్ 5 స్టార్, ఇన్వర్టర్ స్ప్లిట్ ఏసీ.. అతి తక్కువ విద్యుత్ వినియోగంతో నాణ్యమైన కూలింగ్ ను ఇది అందిస్తుంది. దీనిలో కూడా 5 ఇన్ 1 కన్వర్టిబుల్ కూలింగ్ ఉంటుంది. దీనిలో డీజీక్యూ పెంటా సెన్సార్ ఉంటాయి. అధిక ఉష్ణోగ్రతల సమయంలో కూడా సమర్థనీయమైన కూలింగ్ ను అందిస్తుంది. 4వే స్వింగ్ సాయంతో గదంతా కూలింగ్ వి స్త రిం చ డా ని కి సాయపడుతుంది. దీని ధర అమెజాన్ లో రూ. 38,890గా ఉంది. బ్లూ స్టార్ 1 టన్ 5 స్టార్, వైఫై స్మార్ట్ ఇన్వర్టర్ స్ప్లిట్ ఏసీ.. ఇది 4వే స్వింగ్ ఆప్షన్ తో మంచి కూలింగ్ ను అందిస్తుంది. చిన్న సైజున్న రూమ్ లకు ఇది చక్కగా సరిపోతుంది. వైఫై ఎనేబుల్ అయి ఉంటుంది. రిమోట్ కంట్రోల్ ద్వారా దీనిని ఆపరేట్ చేయొచ్చు. 5 ఇన్1 కన్వర్టబుల్ కూలింగ్ ను అందిస్తుంది. స్లీప్ షెడ్యూల్ ఆప్షన్ కూడా ఉంటుంది. ఎకో మోడ్ సాయంతో తక్కువ విద్యుత్ ను తీసుకుంటుంది. దీని ధర అమెజాన్ సైట్లో రూ. 37,490గా ఉంది. బ్లూ స్టార్ 1 టన్ 5 స్టార్ వైఫై ఇన్వర్టర్ స్మార్ట్ స్ప్లిట్ ఏసీ.. ఇది చిన్న గదులకు అద్భుతమైన కూలింగ్ సొల్యూషన్. అత్యాధునిక సాంకేతికతను వినియోగించుకుని సమర్థంగా పనిచేస్తుంది. దీనిలో టర్బో కూల్ మోడ్, డ్రై మోడ్, ఎకో మోడ్ వంటి ఆప్షన్లు ఉంటాయి. దీనిలో యాంటీ మైక్రోబియల్ ఫిల్టర్స్ ఉంటాయి. ఇది ఆరోగ్యకరమైన చల్లని గాలిని అందిస్తుంది. ఇది కూడా ఏఐ ప్రో టెక్నాలజీ సాయంతో అవసరమైన కూలింగ్ ను సమర్థంగా అందిస్తుంది. దీని ధర అమెజాన్ లో రూ. 39,490గా ఉంటుంది. బ్లూ స్టార్ 1టన్ 3 స్టార్ ఇన్వర్టర్ స్ప్లిట్ ఏసీ.. ఇది యాంటీ కర్రోసివ్ బ్లూ ఫిన్ టెక్నాలజీతో వస్తుంది. ఇది 5 ఇన్ 1 కన్వర్టబుల్ ఏసీ. బిల్డ్ క్వాలిటీ చాలా నాణ్యంగా ఉంటుంది. ఇది అధిక వేడిమి గల వాతావరణం కూడా మంచి కూలింగ్ ను అందిస్తుంది. 52 డిగ్రీలప్పుడు కూడా మంచి కూలింగ్ ను అందిస్తుంది. బ్లూ స్టార్ స్మార్ట్ యాప్ ద్వారా చాలా సులువుగా దీనిని వినియోగించవచ్చు. ఏఐ ప్రో టెక్నాలజీతో అవసరమైన కూలింగ్ ను అందిస్తుంది. అమెజాన్ అలెక్సా, గూగుల్ హెూమ్ వంటివి ఇంటిగ్రేట్ అయి ఉంటాయి. దీని ధర అమెజాన్ ప్లాట్ ఫారంలో రూ. 31,990గా ఉంది.







ల్యాప్‌టాప్ లేకుండా ఒక గంట కూడా గడవని రోజులవి. ఐటీ ఉద్యోగుల నుంచి బిజినెస్‌మెన్, స్టూడెంట్స్ ఇలా ప్రతి ఒక్కరికి నిత్యవసరంగా మారింది ల్యాప్‌టాప్. ఇక సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు అయితే తిండి లేకుండా ఉండగలరేమో గానీ ల్యాప్‌టాప్ లేకుండా ఉండలేరు. ఈ మధ్య వర్క్ ఫ్రమ్ హెూమ్ కల్చర్ పెరగడం వల్ల ఇంట్లో 24 గంటలు ల్యాప్‌టాప్‌లతోనే కాపురం చేస్తున్నారు. అన్ని పనులకు అత్యంత సౌకర్య వంతంగా ఉండే ల్యాప్‌టాప్ వాడే విషయంలో చార్జింగ్ పెట్టుకోవడం ఒకటే పెద్ద సమస్య. ఇక ట్రావెలింగ్‌లో ఉన్నవాళ్లకి, ఔట్ స్టేషన్ వెళ్లేవాళ్లకి పదేపదే ల్యాప్‌టాప్ ఛాచార్జింగ్ సమస్య వేధిస్తుంది. ఇక దీనికి ఫుల్ స్టాప్ పెట్టింది లెనోవో కంపెనీ. అసలు చార్జింగ్ పెట్టాల్సిన అవసరమే లేని అద్భుత ఆవిష్కరణ తీసుకువచ్చింది. ఇప్పటివరకు సోలార్ పవర్‌తో నడిచే చాలా వస్తువులను చూశాం. ఇకపై ఈ లెనోవో ల్యాప్‌టాప్ కూడా సోలార్ పవర్‌తో రన్ అవుతుంది. ఇందుకోసం ప్రత్యేకంగా సోలార్ ప్యానల్స్ ఫిక్స్ చేసుకోవాల్సిన అవసరం లేదు.



# ఈ ల్యాప్‌టాప్‌కు ఛార్జింగ్‌తో పన్లేదు..
# ఎక్కడైనా, ఎంతసేపైనా పవర్ లేకుండా వాడొచ్చు



ల్యాప్‌టాప్ స్క్రీన్ పైన ఉండే ప్యానల్ మొత్తాన్ని సోలార్ ప్యానల్‌గా మార్చేసింది. అయితే అందరికీ వచ్చే అనుమానం ఈ ల్యాప్‌టాప్‌ను పట్టుకుని ఎండలో కూర్చోవాలా అని.? అలాంటి అవసరమే లేదు. మీ ఇంట్లోనూ, ఆఫీసులోనూ ఉండే లైటింగ్‌తోనే ఈ ల్యాప్‌టాప్ ఛార్జ్ అయిపోతుంది. తొమ్మిది గంటలు పూర్తిగా ఇన్సైడ్ లైటింగ్‌లో ఉంటే చాలు ఫుల్ ఛార్జ్ అవుతుంది. ఇక తేలికపాటి ఎండలో అయితే రెండు గంటలు ఉంటే చాలు ఫుల్ ఛార్జ్ పూర్తి అవుతుంది. పూర్తి ఎండలో పెట్టాల్సిన అవసరం లేదు. అంతేకాదు ఇది ఎప్పుడూ ఆగిపోదు. మనం పని చేస్తున్నంతసేపు ఎదురుగా లైట్ ఉంటే చాలు అక్కడి నుంచి ఛార్జ్ అవుతూ నడుస్తూనే ఉంటుంది. ఫ్రీక్వెంట్‌గా ట్రావెల్ చేసే వాళ్లకి.. క్లయింట్స్ దగ్గరికి వెళ్లి ప్రజెంటేషన్ ఇచ్చే ఎగ్జిక్యూటివ్స్‌కి, తరచుగా కూర్చున్న చోట కాకుండా అటూ.. ఇటూ తిరుగుతూ పనిచేసే వాళ్లకి ఇది మోస్ట్ యూజ్‌ఫుల్. ప్రస్తుతానికి అయితే అమెరికా, చైనా, యూరప్ మార్కెట్‌లలో లెనోవో దీన్ని ప్రవేశపెట్టింది. మరికొద్ది రోజుల్లో ఇండియా మార్కెట్లోకి వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికైతే దీని ధర రూ. 1,75,000.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784


# ఛార్జింగ్ ఎక్కుతుండగా పేలిన ఎలక్ట్రిక్ బైక్.. మహిళ మృతి



కడప జిల్లా యర్రగుంట్ల మండలం పోట్లదుర్తిలో దారుణ ఘటన జరిగింది. ఇంట్లో ఎలక్ట్రిక్ స్కూటీకి ఛార్జింగ్‌కు పెట్టగా అకస్మాత్తుగా పేలింది. ఈ ఘటనలో అక్కడే నిద్రిస్తున్న వెంకట లక్ష్మమ్మ (62) తీవ్రంగా గాయపడటంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.వెంకట లక్ష్మమ్మ ఇంటి ప్రాంగణంలో తన కుటుంబం కోసం కొనుగోలు చేసిన ఎలక్ట్రిక్ స్కూటీ రాత్రి ఛార్జింగ్ కోసం ఉంచారు. అయితే.. ప్రమాదకరంగా వాహనం పేలడంతో సమీపంలో ఉన్న ఆమెకు మంటలు వ్యాపించాయి.ఈ సంఘటన ఎలక్ట్రిక్ వాహనాల భద్రతపై ఆందోళనలకు దారితీసింది. వీటిని సరైన స్థితిలో ఉపయోగించకపోతే ప్రమాదకరంగా మారే అవకాశముందనే విషయం మరోసారి స్పష్టమైంది. ఛార్జింగ్‌కు ఉపయోగించిన ప్లగ్‌పాయింట్, వాహనంలో ఏదైనా లోపం ఉన్నదా అనేది అధికారులు పరిశీలిస్తున్నారు. స్థానిక పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. వాహనం పేలుడుకు గల కారణాలను అన్వేషించేందుకు ఫోరెన్సిక్ టీంను రప్పించారు. వాహనం తయారీ సంస్థకు కూడా సమాచారం పంపినట్లు తెలిపారు.విధ్వంసకర ఘటనలు జరగకుండా ఎలక్ట్రిక్ వాహనాల నిర్వహణ, భద్రతా ప్రమాణాలను మరింత మెరుగుపరచడం అత్యంత అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.ద

# భారత్‌తో బిగ్ డీల్.. ట్రంప్ కీలక ప్రకటన



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. చైనాతో ఒక వాణిజ్య ఒప్పందం కుదిరింది.. త్వరలోనే భారత్‌తో చాలా పెద్ద ఒప్పందం ఉంటుందని అంటూ ట్రంప్ హింట్ ఇచ్చారు.దీంతో, భారత్‌తో ట్రంప్ ఎలాంటి ఒప్పందం కుదుర్చుకుంటారనే ఆసక్తి నెలకొంది.తాజాగా బిగ్ బ్యూటిఫుల్ బిల్ కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ..'ప్రతి ఒక్కరూ మాతో ఒప్పందం చేసుకోవాలని చూస్తున్నారు. మేము చైనాతో నిన్ననే ఒప్పందంపై సంతకాలు చేశాం. కొన్ని గొప్ప దేశాలతో ఒప్పందాలు కుదరనున్నాయి. త్వరలో భారత్‌తో ఒక భారీ డీల్ చేసుకోబోతున్నాం. అది చాలా పెద్దది. మేము భారత్‌లో మార్కెట్లను తెరవబోతున్నాం' అంటూ హింట్ ఇచ్చారు. ఇదే సమయంలో అమెరికా కొన్ని దేశాలతో ఒప్పందాలు చేసుకునేందుకు సిద్ధంగా లేదు. వారితో ఎలాంటి వాణిజ్యం ఉండదు. కొన్ని దేశాలకు కేవలం ఒక లేఖ పంపి.. 25, 35, లేదా 45 శాతం పన్నులు చెల్లించమని చెబుతాం. అదే సులువైన మార్గం' అని చెప్పుకొచ్చారు. అయితే, చైనాతో ఎలాంటి ఒప్పందం కుదిరింది అనే విషయాన్ని మాత్రం ట్రంప్ వెల్లడించలేదు. ఈ క్రమంలో అమెరికా-చైనా మధ్య డీల్ ఏంటనే చర్చ నడుస్తోంది.ఇదిలా ఉండగా.. ట్రంప్ తాజా వ్యాఖ్యల నేపథ్యంలో కొద్ది వారాల క్రితం ఢిల్లీ వేదికగా ఇరు దేశాల మధ్య జరిగిన కీలక చర్చల్లో పలు నిర్ణయాలు తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇరు దేశాల ప్రతినిధులు ఢిల్లీలో నాలుగు రోజుల పాటు రహస్యంగా చర్చలు జరిపారు. అమెరికా తరఫున ఆ దేశ వాణిజ్య ప్రతినిధి కార్యాలయ (%ఖూు=%) అధికారులు, భారత్ తరఫున వాణిజ్య మంత్రిత్వ శాఖకు చెందిన రాజేశ్ అగర్వాల్ నేతృత్వంలోని బృందం ఈ చర్చల్లో పాల్గొంది. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని గణనీయంగా పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. పారిశ్రామిక, వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ సౌకర్యం కల్పించడం, సుంకాల తగ్గింపు, ఇతర అంశాలపై కీలక చర్చ జరిగింది. ఇక, ప్రస్తుతం 190 బిలియన్ డాలర్లుగా ఉన్న వాణిజ్యాన్ని 2030 నాటికి 500 బిలియన్ డాలర్ల స్థాయికి చేర్చడమే ఈ చర్చల ప్రధాన ఉద్దేశమని సమాచారం.

# గేదెల తలకాయల్ని క్రూరంగా నరికి చంపిన దుండగులు



ఏలూరు జిల్లా : లింగపాలెం మండలం మఠం గూడెం శివారు సుందర్రావుపేట గ్రామం లో తొర్లపాటి రవికి చెందిన మూడు గేదెల తలకాయల్ని క్రూరంగా నరికి చంపారు.గురువారం రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులే ఈ పనికి పాల్పడ్డారు. ఈ విషయాన్ని ధర్మాజీగూడెం పోలీసులకు తెలియజేశారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని.. పరిశీలించి కేసు నమోదు చేశారు. ఇలాంటి దుర్ఘటనలు మరల జరగకుండా నిందితులను త్వరగా పట్టుకొని శిక్షించాలని చుట్టుపక్కల గ్రామాల వారు కోరుతున్నారు.

# జగన్నాథ రథయాత్రలో అపశృతి.. ఏనుగు బీభత్సం, తొక్కిసలాట



జగన్నాథ రథయాత్ర )లో ఏనుగు బీభత్సం సృష్టించిన ఘటన గుజరాత్ రాష్ట్రంలోని ఇవాళ ఉదయం చోటుచేసుకుంది.వివరాల్లోకి ఒడిశా లోని పూరి జగన్నాథ రథయాత్ర తరహాలోనే భక్తులు గుజరాత్‌లోని గోల్‌వాడలో రథయాత్రను నిర్వహించారు. అయితే, నిర్వాహకులు యాత్రలో ప్రత్యేక ఆకర్షణకు ఏనుగులను తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో యాత్ర ప్రారంభమైన 10 నిమిషాలకు అందులో ఉన్న ఓ ఏనుగు ఉన్నట్టుండి బీభత్సం సృష్టించింది. ఏకంగా భక్తులపైకి దూసుకెళ్లడంతో వారు భయభ్రాంతులకు గురై పరుగులు తీశారు.దీంతో స్వల్ప తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో మొత్తం 9 మందికి గాయాలయ్యాయి. అనంతరం పోలీసులు వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఓ ఆసుపత్రికి తరలించారు.

# ఏపీలో 18 ఏళ్ళు దాటిన ప్రతీ ఒక్కరికీ ఏడాదికి రూ.36వేలు....అర్హతలు, అర్హులు, దరఖాస్తు చేసుకునేందుకు ఇక్కడ క్లిక్ చేయండి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఒక్కో హామీని అమలు చేసే దిశగా అడుగులు వేస్తోంది. అంతేకాదు ఎన్నికల్లో ఇవ్వని హామీలను సైతం అమలు చేస్తోంది.ఇప్పటికే సంచలన పథకాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం మరో కీలక పథకం అమలుకు శ్రీకారం చుట్టనుంది. 2024 ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి పథకాన్ని ఈ ఏడాదిలోనే ప్రారంభించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా కొన్ని లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న సంగతి తెలిసిందే. అలాంటి వారికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే నిరుద్యోగ భృతి పథకానికి ఎవరు అర్హులు, అర్హతలు ఏంటి? ఈ పథకానికి ఎలా అప్లై చేసుకోవాలి అనేది ఇప్పుడు తెలుసుకుందాం.ఈ ఏడాదిలోనే నిరుద్యోగ భృతి పథకం అమలుఏపీలో అధికారంలోకి వచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రధాన హామీలలో నిరుద్యోగ భృతి ఒకటి. ఈ పథకంలో భాగంగా రాష్ట్రంలోని అర్హులైన నిరుద్యోగుల అకౌంట్లో ప్రతీ నెల రూ.3000/- వారి అకౌంట్లో ప్రభుత్వం జమ చేయనుంది. ఈ పథకంపై ఇటీవలే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సైతం స్పందించినట్లు తెలుస్తోంది. ఈ నిరుద్యోగ భృతి పథకాన్ని ఈ ఏడాదిలోనే ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ పథకం అమలుకు సంబంధించి అనుసంధానమైన శాఖలతో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఏ హామీని వదిలిపెట్టేది లేదు అని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఇచ్చి తీరుతామని మంత్రి నారా లోకేశ్ ప్రకటించిన సంగతి తెలిసిదే. దీంతో ఈ ఏడాదిలోనే అంటే మరికొన్ని నెలల వ్యవధిలోనే నిరుద్యోగ భృతి పథకం అమలుకు నోచుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.నిరుద్యోగ భృతి పథకానికి సంబంధించిన ముఖ్యమైన సమాచారంనిరుద్యోగ భృతి వల్ల కలిగే ప్రయోజనం: నిరుద్యోగుల ఖాతాలో నెలకు రూ.3000 జమఅర్హులు : ఏపీలో నిరుద్యోగులుగా నమోదైన వారుపర్యవేక్షణ : కార్మిక శాఖ, విద్యాశాఖ మరియు సంయుక్తంగా ఈ పథకాన్ని అమలు చేసి పర్యవేక్షించనుందిపథకం ప్రారంభ తేదీ: ఈ ఏడాదిలోనేఅర్హతలు వివరాలునిరుద్యోగ భృతి పథకానికి అర్హులు ఖచ్చితంగా ఏపీ నివాసి అయి ఉండాలి.18 నుంచి గరిష్టంగా 35 ఏళ్ల వయసు మధ్యలో ఉండాలిఅభ్యర్థి తప్పనిసరిగా పదో తరగతి /ఇంటర్మీడియట్ /డిప్లమా/ ఐటిఐ లేదా డిగ్రీ పాసై ఉండాలిదరఖాస్తు చేసుకునే అభ్యర్థి ప్రభుత్వా లేదా ప్రైవేటు ఉద్యోగం చేయకూడదుఏపీకి సంబంధించిన ప్రభుత్వ పథకాలు నుండి రాయితీ పొందుతూ ఉండకూడదుదరఖాస్తుకు కావాల్సిన పత్రాలుదరఖాస్తు దారుడి ఆధార్ కార్డ్పదో తరగతి మార్క్స్ లిస్ట్ ఆధారంగా డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్విద్యార్హతల సర్టిఫికెట్లుఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫీసులో నిరుద్యోగి రిజిస్ట్రేషన్ ఐడిరెసిడెన్సీ సర్టిఫికెట్ లేదా రేషన్ కార్డుదరఖాస్తు చేసుకునే విధానంఈ పథకానికి సంబంధించి దరఖాస్తు ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదు. ఈ ఏడాదిలోనే ప్రారంభం కానుంది. ప్రారంభం అయినప్పుడు లేదా మీసేవ అధికారిక వెబ్ సైట్‌ను సందర్శించి పథకానికి సంబంధించిన డిటైల్స్ పూర్తి చేసుకోవాలి.

# పూరీ రథయాత్ర వైభవంగా ప్రారంభం - ఈ సంవత్సరం ప్రత్యేకతలు ఇవే!



పూరీ రథయాత్ర అంటే భక్తులకు ఆధ్యాత్మిక ఉత్సాహం, శ్రద్ధ, సంప్రదాయాల కలయిక. ప్రతీ ఏడాది లాగే ఈసారి కూడా ఒడిశా రాష్ట్రం పూరీలోని శ్రీ జగన్నాథ ఆలయం వద్ద ఈ మహోత్సవం ఘనంగా ప్రారంభమైంది.అయితే 2025 రథయాత్ర మరింత ప్రత్యేకంగా నిలుస్తోంది. ఒడిశా ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేసింది. అంతేకాదు, ఈసారి ఆచార, సంప్రదాయాల ప్రాముఖ్యత మరింత వెలుగులోకి వచ్చింది.

## భక్తుల సందడితో నిండిన పూరీ నగరం

రథయాత్ర సందర్భంగా పూరీ పట్టణం భక్తులతో కిటకిటలాడుతోంది. జగన్నాథ స్వామి, ఆయన అన్నయ్య బలభద్రుడు, సోదరి సుభద్ర దేవి మూడు భవ్య రథాల్లో ఊరేగుతారు. ఈ విశిష్ట ఉత్సవం ఆషాఢ మాసం, శుక్ల పక్ష ద్వితీయ తిథిన ప్రారంభమై తొమ్మిది రోజుల పాటు సాగుతుంది. భక్తి, సమానత్వం, సాంస్కృతిక ఐక్యతకు ఇది ప్రతీకగా నిలుస్తుంది.2025 జూన్ 27 - నేటి ఆచారాల షెడ్యూల్మంగళారతి: ఉదయం 6:00మైలం, తడపలాగి, రోష్ హోమం: ఉదయం 6:10 - 6:30అబకాష్, సూర్య పూజ: ఉదయం 7:00 - 7:10ద్వారపాల పూజ, వేషం ముగింపు: ఉదయం 7:30గోపాల బల్లవ్, ఉదయ ధూప భోగ్: ఉదయం 8:00 - 9:00రథపవి, మంగళార్పణం: ఉదయం 9:00 - 9:15పహండి ప్రారంభం - ముగింపు: ఉదయం 9:30 - మధ్యాహ్నం 12:30శ్రీ మదన మోహన బిజె, శ్రీరామ-కృష్ణ బిజె: మధ్యాహ్నం 12:30 - 1:00చితా లాగి, వేషం ముగింపు: మధ్యాహ్నం 1:30 - 2:00ఛ్వేరా పహన్రా (రథ శుభ్రపరిచే కార్యక్రమం): మధ్యాహ్నం 2:30 - 3:30రథాల లాగుడు ప్రారంభం: సాయంత్రం 4:00ఆధ్యాత్మికతను చాటి చెప్పే పూరీ రథయాత్రపూరీ రథయాత్ర ఆధ్యాత్మికంగా ఎంతో గొప్ప ఉత్సవం. జగన్నాథ స్వామి ఆలయం నుండి భక్తులను కలవడానికి బయటికి రావడం స్వర్గం నుండి భూమికి ఆత్మార్పణగా భావించబడుతుంది. ఇది కేవలం హిందూ మతానికి సంబంధించినది మాత్రమే కాదు, ఇది సమానత్వాన్ని, సమాజంలో ఐక్యతను సూచించే గొప్ప సందేశాన్ని ఇస్తుంది.ప్రతి ఒక్కరు - ఏ కులమైనా, వర్గమైనా - ఈ రథయాత్రలో పాల్గొనవచ్చు. ఛ్వేరా పహన్రా అనే సంప్రదాయంలో పూరీ గజపతి రాజు స్వయంగా బంగారు చీపురుతో రథాన్ని శుభ్రం చేస్తారు. ఇది దేవుని ముందు అందరూ సమానమే అనే భావనను బలపరుస్తుంది. స్కంద పురాణం ప్రకారం, ఈ యాత్రలో పాల్గొంటే పాపాలు తొలగి మోక్షం పొందుతారని విశ్వాసం.విశిష్టమైన రోజులు మరియు రథయాత్రకు ముందుఆచారాలుఅక్షయ తృతీయ (ఏప్రిల్ 30, 2025): ఈ రోజున రథాల నిర్మాణం ప్రారంభమవుతుందిస్నాన పూర్ణిమ (జూన్ 11, 2025): దేవతల్ని 108 కుండల పవిత్ర జలంతో స్నాన చేయిస్తారు - దీనిని స్నానయాత్ర అంటారుఅనవసర దినాలు (జూన్ 13-26, 2025): స్నాన యాత్ర అనంతరం, దేవతలు అనారోగ్యంతో ఉన్నట్టు భావించి, 15 రోజుల పాటు భక్తులకు దర్శనమివ్వరూఈ విధంగా పూరీ రథయాత్ర 2025 ఉత్సవం సాంప్రదాయం, ఆధ్యాత్మికత, మరియు సామాజిక ఐక్యతకు మారుపేరుగా నిలుస్తోంది. దేశం నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా భక్తులు ఈ వైభవాన్ని తిలకించేందుకు వచ్చారు.మీరు కూడా ఒకసారి ఈ మహా ఉత్సవాన్ని ప్రత్యక్షంగా చూడాలనే కోరిక ఉంటే, రథయాత్ర రోజులలో పూరీకి వెళ్లే యాత్రను జీవితంలో ఒకసారి అయినా తప్పకుండా అనుభవించండి.

# హైదరాబాద్‌లో మరో ఫ్లైఓవర్.. ప్రారంభానికి ముందే కేటీఆర్ ఆసక్తికర ట్వీట్

**శనివారం గచ్చిబౌలి-కొండాపూర్ ఫ్లైఓవర్ ప్రారంభం**

**ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**ఫ్లైఓవర్‌కు కాంగ్రెస్ నేత పీజేఆర్ పేరు ఖరారు**

**ఇది తమ ప్రభుత్వ ఘనతేనన్న మాజీ మంత్రి కేటీఆర్**

**ఎస్ఆర్డీపీ కింద 36 ఫ్లైఓవర్లు మేమే కట్టామన్న కేటీఆర్**

**మిగిలినవి పూర్తి చేయాలంటూ కాంగ్రెస్‌పై సెటైర్లు**



హైదరాబాద్ : హైదరాబాద్ నగరవాసులకు, ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో ప్రయాణించే వారికి ట్రాఫిక్ కష్టాల నుంచి ఉపశమనం కలిగించేందుకు మరో కీలక ఫ్లైఓవర్ అందుబాటులోకి రానుంది. గచ్చిబౌలి నుంచి కొండాపూర్ వరకు నిర్మించిన ఈ మల్టీ లెవెల్ ఫ్లైఓవర్‌ను శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అయితే ఈ ప్రారంభోత్సవానికి ఒక రోజు ముందు, ఈ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఫ్లైఓవర్ నిర్మాణం క్రెడిట్ తమ ప్రభుత్వానిదేనని స్పష్టం చేస్తూనే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

పీజేఆర్ ఫ్లైఓవర్‌గా నామకరణం

శనివారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్న ఈ ఫ్లైఓవర్‌కు, దివంగత కాంగ్రెస్ సీనియర్ నేత పి. జనార్దన్ రెడ్డి గౌరవార్థం "పీజేఆర్ ఫ్లైఓవర్"గా నామకరణం చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్ వంటి ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

ఇది మా ప్రభుత్వ ఘనత: కేటీఆర్


ఈ ఫ్లైఓవర్ ప్రారంభంపై కేటీఆర్ తన 'ఎక్స్' ఖాతా ద్వారా స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం (ఎస్ఆర్డీపీ) కింద నిర్మించిన మరో కీలక ప్రాజెక్టు అందుబాటులోకి రావడం గర్వంగా, సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ పౌరుల తరఫున మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. తమ పదేళ్ల పాలనలో హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు 42 ఫ్లైఓవర్లకు ప్రణాళికలు రూపొందించామని, వాటిలో 36 ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని కేటీఆర్ గుర్తుచేశారు. మరో 6 ప్రాజెక్టులు 2024 నాటికి పూర్తి కావాల్సిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై సెటైర్లు వేశారు. "మిగిలిన ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం వారి పాలనాకాలం పూర్తయ్యేలోపు అయినా పూర్తి చేయాలని కోరుకుంటున్నాను" అంటూ ఎద్దేవా చేశారు.

# జిన్‌పింగ్ సన్నిహిత జనరల్‌పై వేటు..!



చైనాలో అత్యంత కీలకమైన సెంట్రల్ మిలటరీ కమిషన్ నుంచి జిన్‌పింగ్ సన్నిహిత జనరల్‌ను తొలగించారు. జనరల్ మియా హువను పార్లమెంట్ ఓటింగ్ ద్వారా తప్పించారు.ఈ విషయాన్ని షిన్హువా న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. గతేడాది నవంబరులో ఆయన తీవ్రమైన క్రమశిక్షణ ఉల్లంఘనకు పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో దర్యాప్తు చేపట్టారు.ఆయన గతంలో పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ రాజకీయ సిద్ధాంత విభాగానికి అధిపతిగా ఉన్నారు. చైనా సీనియర్ రక్షణశాఖ వెబ్‌సైట్‌లో అధికారుల పేర్ల జాబితా నుంచి మియా ఫొటో, పేరును తొలగించారు. దీంతోపాటు చైనా నేషనల్ లెజిస్లేచర్ నుంచి కూడా తీసేశారు. ఇక 14 నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధి హోదా నుంచి కూడా తప్పించాలని మార్చి 14 సెంట్రల్ మిలటరీ కమిషన్ నిర్ణయించింది.చైనా సైన్యంలో అవినీతిని పెకలించేందుకు జిన్‌పింగ్ చేపట్టిన చర్యలు మరో స్థాయికి వెళ్లినట్లు షిన్హువా తెలిపింది. ఇప్పటికే డజన్ మంది కీలక జనరల్స్‌తో పాటు.. రక్షణ రంగంలోని పరిశ్రమలకు చెందిన ఎగ్జిక్యూటివ్‌లపై చర్యలు తీసుకొన్నారు.జిన్‌పింగ్ ఫుజియాన్ ప్రావిన్స్‌లో స్థానిక అధికారిగా పనిచేసేటప్పుడు మియా అక్కడే విధులు నిర్వహించేవారు. జిన్‌పింగ్ స్వయంగా ఆయన్ను సెంట్రల్ మిలటరీ కమిషన్‌కు తీసుకొచ్చారు.ఇక వైస్ అడ్మిరల్ లి హాంజున్‌ను కూడా పార్లమెంటరీ డెలిగేట్ హోదా నుంచి శుక్రవారం తొలగించారు. లీ గతంలో పీఎల్ఏ నేవీకి చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా విధులు నిర్వహించారు. సెంట్రల్ మిలటరీ కమిషన్‌కు చెందిన మరో కీలక నేత హీ వీడాంగ్ మార్చిలో వార్షిక పార్లమెంట్ సెషన్ ముగిసిన నాటి నుంచి బాహ్య ప్రపంచంలో కనిపించడంలేదు. పొలిట్ బ్యూరో, మిలటరీ సమావేశాలకు ఆయన గైర్హాజరవుతున్నారుద

# మాదాపూర్ సున్నం చెరువులో నీటిని వినియోగించొద్దు: హైడ్రా




హైదరాబాద్: మహానగరంలోని 6 చెరువుల పునరుజ్జీవనం కోసం కృషి చేస్తున్న హైడ్రా.. మొదటిదశలో భాగంగా మాదాపూర్‌లోని సున్నం చెరువుపై దృష్టి సారించింది.కాలుష్య నియంత్రణ మండలి సహకారంతో నీటి నమూనాలను సేకరించి పరీక్షించింది. ఈ క్రమంలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆ ప్రాంతంలోని భూగర్భజలాలు అత్యంత ప్రమాదకర స్థాయిలో ఉన్నట్లు హైడ్రా తేల్చింది. నిత్యావసరాల కోసం కూడా ఆ చెరువు నీటిని వినియోగించవద్దని సూచించింది. ఈ నీటిలో 12 రెట్లు అధికంగా సీసం ఉన్నట్లు హైడ్రా వెల్లడించింది.

# టీజీఈఏపీసెట్ కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదల



హైదరాబాద్: తెలంగాణ ఈఏపీసెట్ కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదలైంది. మూడు విడతల్లో కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. తొలి విడతగా శనివారం నుంచి జులై 7 వరకు స్లాట్ బుకింగ్‌కు అవకాశం కల్పించారు.జులై 6 నుంచి 10వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం ఇచ్చారు. జులై 14, 15 తేదీల్లో తొలి విడత మాక్ సీట్ల కేటాయింపు ప్రక్రియ ఉంటుంది. జులై 18లోపు మొదటి విడత సీట్లు కేటాయిస్తారు.జులై 25 నుంచి రెండో విడత కౌన్సెలింగ్ చేపట్టి.. 26 నుంచి ధ్రువపత్రాల పరిశీలన, 26, 27 తేదీల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం ఇస్తారు. 30లోపు రెండో విడత సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. జులై 31 నుంచి ఆగస్టు 2 లోపు విద్యార్థులు రిపోర్టింగ్ చేసేందుకు అవకాశం కల్పించారు.అనంతరం ఆగస్టు 5 నుంచి మూడో విడత కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. 5న స్లాట్ బుకింగ్‌కు అవకాశం కల్పించి..6న తుది విడత ధ్రువపత్రాల పరిశీలన చేపట్టనున్నారు. అనంతరం.. 6, 7 తేదీల్లో తుది విడత వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించనున్నారు. ఆగస్టు 10లోపు తుది విడత సీట్లు కేటాయించనున్నారు.

# అంతర్జాతీయ ఆర్బిట్రేషన్‌కు భూ కేటాయింపులు రద్దు చేసిన హైకోర్టు



హైదరాబాద్: అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్ (ఐఏఎంసీ)కు చేసిన భూ కేటాయింపులను హైకోర్టు రద్దు చేసింది. శేరిలింగంపల్లి మండలం రాయదుర్గంలోని సర్వే నెంబరు 83/1లో 3.5 ఎకరాలకు పైగా భూమిని కేటాయిస్తూ జారీ చేసిన జీఓను హైకోర్టు కొట్టేసింది.ఐఏఎంసీకి భూమిని కేటాయించడాన్ని సవాల్ చేస్తూ రెండు వేర్వేరు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి. న్యాయవాది కె.రఘునాథ్‌రావు, వెంకటరామ్‌రెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యాలపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ కె.సుజనలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది.ఈ పిటిషన్లపై జనవరిలో వాదనలు ముగిశాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ సంస్థకు భూకేయింపు చేశారని న్యాయవాది రఘునాథ్ రావు కోర్టుకు తెలిపారు. ఐటీ కారిడార్‌లో రూ.350 కోట్ల విలువ చేసే భూమిని సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా కేటాయించారని వాదించారు. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తే పలు అంతర్జాతీయ సంస్థల మధ్య వివాదాల పరిష్కారానికి దోహదపడుతుందని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. వివాదాలు కేవలం న్యాయస్థానాల్లోనే కాకుండా.. బయట కూడా పరిష్కరించుకోవచ్చని న్యాయస్థానాలే చెబుతున్నాయన్నారు. ఐఏఎంసీ వల్ల వివాదాలు పరిష్కారమైతే కోర్టులపై కూడా భారం తగ్గుతుందన్నారు. ఇరువైపులా వాదనలు ముగియడంతో జనవరిలో తీర్పును రిజర్వు చేసిన హైకోర్టు శుక్రవారం వెలువరించింది. ఐఏఎంసీ భూకేటాయింపుతో పాటు, ప్రస్తుత భవనం నిర్వహణ కోసం జారీ చేసిన జీఓలను కూడా హైకోర్టు కొట్టేసింది.

# స్పోర్ట్స్ న్యూస్

# అంతర్జాతీయ టీ20ల్లో కొత్త రూల్స్



## కుదించబడిన టీ20 మ్యాచ్‌ల్లో ఓవర్ల వారీగా పవర్‌ప్లే వివరాలు...

5 ఓవర్లకు కుదించబడిన మ్యాచ్‌లో పవర్‌ప్లే 1.3 ఓవర్లు ఉంటుంది.
6 ఓవర్లకు కుదించబడిన మ్యాచ్‌లో పవర్‌ప్లే 1.5 ఓవర్లు ఉంటుంది.
7 ఓవర్లకు కుదించబడిన మ్యాచ్‌లో పవర్‌ప్లే 2.1 ఓవర్లు ఉంటుంది.
8 ఓవర్లకు కుదించబడిన మ్యాచ్‌లో పవర్‌ప్లే 2.2 ఓవర్లు ఉంటుంది.
9 ఓవర్లకు కుదించబడిన మ్యాచ్‌లో పవర్‌ప్లే 2.4 ఓవర్లు ఉంటుంది.
10 ఓవర్లకు కుదించబడిన మ్యాచ్‌లో పవర్‌ప్లే 3 ఓవర్లు ఉంటుంది.
11 ఓవర్లకు కుదించబడిన మ్యాచ్‌లో పవర్‌ప్లే 3.2 ఓవర్లు ఉంటుంది.
12 ఓవర్లకు కుదించబడిన మ్యాచ్‌లో పవర్‌ప్లే 3.4 ఓవర్లు ఉంటుంది.
13 ఓవర్లకు కుదించబడిన మ్యాచ్‌లో పవర్‌ప్లే 3.5 ఓవర్లు ఉంటుంది.
14 ఓవర్లకు కుదించబడిన మ్యాచ్‌లో పవర్‌ప్లే 4.1 ఓవర్లు ఉంటుంది.
15 ఓవర్లకు కుదించబడిన మ్యాచ్‌లో పవర్‌ప్లే 4.3 ఓవర్లు ఉంటుంది.
16 ఓవర్లకు కుదించబడిన మ్యాచ్‌లో పవర్‌ప్లే 4.5 ఓవర్లు ఉంటుంది.
17 ఓవర్లకు కుదించబడిన మ్యాచ్‌లో పవర్‌ప్లే 5.1 ఓవర్లు ఉంటుంది.
18 ఓవర్లకు కుదించబడిన మ్యాచ్‌లో పవర్‌ప్లే 5.2 ఓవర్లు ఉంటుంది.
19 ఓవర్లకు కుదించబడిన మ్యాచ్‌లో పవర్‌ప్లే 5.4 ఓవర్లు ఉంటుంది.

అంతర్జాతీయ టీ20 ఫార్మాట్లో కొత్త రూల్స్ అమల్లోకి రానున్నాయి. వర్షం లేదా ఇతరత్రా కారణాలతో చేత ఓవర్లు కుదించబడిన మ్యాచ్‌ల్లో పవర్‌ప్లే నిబంధనలు మారనున్నాయి. ఇప్పటివరకు కుదించబడిన మ్యాచ్‌ల్లో పవర్‌ప్లే ఓవర్లు రౌండ్ ఫిగర్‌గా ఉండేవి. ఉదాహరణకు 8 ఓవర్లకు కుదించబడిన మ్యాచ్‌లో మూడు ఓవర్ల పవర్‌ప్లే ఉండేది. కొత్త నిబంధన ప్రకారం ఇది (పవర్‌ప్లే) 2.2 ఓవర్లకే మార్చబడింది. సవరించిన నిబంధనల ప్రకారం పవర్‌ప్లేలో 30 గజాల సర్కిల్ బయట ఇద్దరు ఫీల్డర్లకు మాత్రమే అనుమతి ఉంటుంది. ఈ కొత్త నిబంధనలు జూలై నుంచి అమల్లోకి రానున్నాయి.

ఇదిలా ఉంటే, ఐసీసీ టెస్ట్ క్రికెట్‌లోనూ పలు కొత్త నిబంధనలు ప్రవేశపెట్టంది. స్లో? ఓవర్‌రేట్‌ను అరికట్టేందుకు స్టాప్ క్లాక్ విధానాన్ని అమల్లోకి తెచ్చింది. ఈ నిబంధన ప్రకారం ఒక ఓవర్ ముగిసిన తర్వాత ఫీల్డింగ్ జట్టు 60 సెకన్లలోపు తర్వాతి ఓవర్‌ను ప్రారంభించాలి. మైదానంలో 0 నుంచి 60 వరకు లెక్కించే ఎలక్ట్రానిక్ క్లాక్‌ను ఏర్పాటు చేస్తారు. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే ఫీల్డింగ్ జట్టుకు రెండుసార్లు హెచ్చరికలు జారీ చేస్తారు. మూడోసారి కూడా ఆలస్యం చేస్తే, బ్యాటింగ్ జట్టుకు 5 పరుగులు అదనంగా లభిస్తాయి.ప్రస్తుత డబ్ల్యూటీసీ సైకిల్ (2025-27) నుంచే ఈ నిబంధన అమల్లోకి రానుంది. అలాగే షార్ట్ రన్ విషయంలో ఐసీసీ రూల్స్‌ను సవరించింది. బ్యాటర్లు వికెట్ల మధ్య పరుగు తీసే సమయంలో ఉద్దేశపూర్వకంగా 'షార్ట్ రన్'కు పాల్పడితే... స్ట్రయిక్‌లో ఎవరు ఉండాలనే నిర్ణయం ఫీల్డింగ్ జట్టు సారథి తీసుకునే అవకాశం కల్పించింది. ఆటను మరింత జనరంజకంగా మార్చే ప్రక్రియలో భాగంగా ఐసీసీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

# జస్ప్రీత్ బుమ్రా ఒక క్రికెట్ లెజెండ్



రవిచంద్రన్ అశ్విన్



ఇంటర్నెట్ డెస్క్: వన్డే.. టీ20.. టెస్ట్ క్రికెట్.. ఇలా ఫార్మాట్లకు అతీతంగా టీమ్‌ఇండియా పేసర్ జస్ప్రీత్ బుమ్రా ప్రస్తుత క్రికెటర్లందరి కంటే ముందు వరుసలో ఉంటాడు! ప్రపంచంలోనే అత్యుత్తమ బౌలర్‌గా పేరున్న బుమ్రాకు మాత్రం భారత క్రికెట్ అభిమానుల నుంచి సచిన్ తెందుల్కర్, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు లభించినంత గౌరవం దక్కడం లేదని మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయపడ్డాడు. తన యూట్యూబ్ ఛానల్‌లో ఇంకా పలు విషయాలను పంచుకున్నాడు. 'బుమ్రా ప్రపంచంలోని ప్రతి జట్టు కోరుకునే ఆటగాడా?' అని అడిగిన ప్రశ్నకు అశ్విన్ నేరుగా సమాధానం చెప్పలేదు. కానీ, పేసర్‌గా బుమ్రా గొప్పదనాన్ని కొనియాడాడు. 'జస్ప్రీత్ బుమ్రా ఒక గొప్ప క్రికెటర్. సచిన్ తెందుల్కర్, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మకు ఇచ్చిన స్థాయిలోనే బుమ్రాకు కూడా మనం గౌరవం ఇవ్వాలి. నేనైతే బుమ్రాకు నెంబర్1 ఫ్యాన్‌ను' అని అశ్విన్ పొగడ్తల వర్షం కురిపించాడు. అలాగే బుమ్రా బౌలింగ్ శైలి గురించి కూడా రవిచంద్రన్ అశ్విన్ వివరించాడు. 'బుమ్రా బౌలింగ్ యాక్షన్ బ్యాటర్‌ను కలవరపాటుకు గురి చేస్తుంది. ఆ శైలిని రీడ్ చేయడం అంత సులభం కాదు. కేవలం యాక్షన్ పరంగా మాత్రమే అతడు యూనిక్ కాదు.. నాణ్యత విషయంలోనూ అతడు అందరికంటే ప్రత్యేకమే. లీడ్స్‌లో ఇంగ్లాండ్‌తో టీమ్‌ఇండియా ఆడిన మొదటి టెస్ట్‌లో జో రూట్‌ను బుమ్రా ఇబ్బంది పెట్టాడు' అని అశ్విన్ పేర్కొన్నాడు. అలాగే అతడు బుమ్రాతో కలిసి ఆడిన రోజులను గుర్తు చేసుకున్నాడు. 'నేను బుమ్రాతో కలిసి టీమ్‌ఇండియాకు ఆడానని చెప్పుకోవడానికి నాకు చాలా గర్వంగా ఉంది. నేను జస్సీతో కలిసి బ్యాటింగ్ కూడా చేశాను. అతడో గొప్ప క్రికెటర్. బుమ్రాకు సాటి ఎవ్వరూ లేరు!' అని రవిచంద్రన్ అశ్విన్ విశ్లేషించాడు.

# వ్యక్తిగత జీవితం కన్నా.. క్రికెట్‌కే కేఎల్ రాహుల్ ప్రాధాన్యం




ఇంటర్నెట్ డెస్క్: టీమ్‌ఇండియా క్రికెటర్ కేఎల్ రాహుల్ వ్యక్తిగత జీవితం కన్నా క్రికెట్‌కే ప్రాధాన్యం ఇస్తున్నాడని ఐపీఎల్ ఫ్రాంఛైజీల్లో ఒకటైన దిల్లీ క్యాపిటల్స్ హెడ్ కోచ్ హేమంగ్ బదానీ కొనియాడాడు. మార్చిలో తొలిసారి తండ్రిగా మారిన రాహుల్ కుటుంబంతో సమయం గడపడాని కంటే, ఇంగ్లాండ్ పర్యటనకు ప్రాముఖ్యం ఇచ్చాడన్నాడు. టెస్ట్ క్రికెట్‌కు రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ తమ రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత ప్రస్తుతం భారత జట్టులో కేఎల్ రాహుల్ అత్యంత సీనియర్ బ్యాటర్‌గా మారాడు. మార్చిలో అతడి భార్య అతియాశెట్టి మొదటి బిడ్డకు జన్మనిచ్చారు. ఈనేపథ్యంలో కుటుంబంతో సమయం గడపడానికంటే అతడు టీమ్‌ఇండియాకు ఆడటానికే ప్రాధాన్యం ఇచ్చాడు. ఇంగ్లాండ్ లయన్స్‌తో అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ స్వచ్ఛందంగా భాగమయ్యాడు. శతకం కూడా బాదాడు. అలాగే లీడ్స్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన మొదటి టెస్ట్, రెండో ఇన్నింగ్స్‌లోనూ సెంచరీ సాధించాడు. 'దేశానికే తొలి ప్రాధాన్యం హేమాంగ్ భాయ్' అని ఇంగ్లాండ్‌కు బయలుదేరే ముందు రాహుల్ తనతో అన్నాడని బదానీ మీడియాకు వెల్లడించాడు. "నేను ఇంగ్లాండ్‌కు భారత జట్టు కంటే కాస్త ముందుగా వెళ్లాలనుకుంటున్నాను. ప్రధాన టెస్ట్ సిరీస్ కంటే ముందు నేను సన్నాహక మ్యాచ్‌లు ఆడాలనుకుంటున్నాను. నాకు వ్యక్తిగత జీవితం కంటే కూడా దేశమే ముఖ్యం' అని కేఎల్ రాహుల్ చెప్పడం నిజంగా గ్రేట్. ఓ సీనియర్ బ్యాటర్‌గా కేఎల్ రాహుల్ తన పాత్ర పోషించాడు" అని హేమంగ్ బదానీ అతన్ని కొనియాడాడు. ఇంగ్లాండ్ టూర్‌లో కేఎల్ రాహుల్ ఇప్పటివరకు మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఇంగ్లాండ్ లయన్స్‌తో, ఇండియా ఏ జట్టు తలపడిన రెండో అనధికార టెస్ట్ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో 116, రెండో ఇన్నింగ్స్‌లో 51 పరుగులు చేశాడు. అలాగే లీడ్స్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్.. తొలి ఇన్నింగ్స్‌లో 42, రెండో ఇన్నింగ్స్‌లో 137 రన్స్ సాధించాడు.

# లాంచ్ డేట్ ఫిక్స్! వివో నుంచి మరో 5జీ ఫోన్ వచ్చేస్తోంది..!




భారతీయ మార్కెట్లో వివో స్మార్ట్ ఫోన్లకు మంచి డిమాండే ఉంది. ముఖ్యంగా బ్రాండ్ స్టైలిష్ డిజైన్ తో పాటు మంచి కెమెరా క్వాలిటీని అందిస్తుంది కాబట్టి యువత ఎక్కువ ఈ ఫోన్లను కొనుగోలు చేస్తుంటారు. మన మార్కెట్లో ఉన్న ఈ డిమాండ్ ను అందిపుచ్చుకోడానికి వివో సంస్థ కూడా ఎప్పటికప్పుడు కొత్త మోడళ్లను పరిచయం చేస్తూనే ఉంటోంది. ఈ క్రమంలో గతేడాది మార్చిలో వివో టీ3 5జీని తీసుకొచ్చింది. ఈ ఏడాది మార్చిలో వివో టీ4 ఎక్స్ ను లాంచ్ చేసింది. ఇప్పుడు దానికి కొనసాగింపుగా వివో టీ4 5జీని లాంచ్ చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. అన్ని కుదిరితే ఏప్రిల్ నెలలోనే ఇది మార్కెట్లోకి అడుగు పెట్టే అవకాశం ఉంది. కాగా ఈ ఫోన్ కు సంబంధించిన కీలక ఫీచర్లు ఆన్ లైన్ లో కనిపించాయి. దీని ధర రూ. 25,000 బడ్జెట్లో ఉండొచ్చని తెలుస్తోంది. ఈ హ్యాండ్ సెట్ స్నాప్ డ్రాగన్ 7ఎస్ జెన్ 3 ఎస్ఓసీ, 90వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ సపోర్టుతో 7,300ఎంఏహెచ్ బ్యాటరీ సామర్థ్యంతో వచ్చే అవకావం ఉంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..

వివో టీ4 5జీ లాంచ్ డేట్, ధర..

పలు ఆన్ లైన్ నివేదికల ప్రకారం వివో టీ4 5జీ స్మార్ట్ ఫోన్ వచ్చే నెల అంటే ఏప్రిల్ మాసంలోనే లాంచ్ అయ్యే అవకాశం ఉంది. కంపెనీ త్వరలోనే అధికారికంగా హ్యాండ్‌సెట్‌ను టీజ్ చేసే అవకాశం ఉంది. ఈ హ్యాండ్‌సెట్ ధర దేశంలో రూ. 20,000 నుంచి రూ. 25,000 మధ్య ఉంటుందని భావిస్తున్నారు. ఈ ఫోన్ 8జీబీ ం 128జీబీ, 8జీబీ ం 256జీబీ, 12జీబీ ం 256జీబీ వేరియంట్లలో వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. ఎందుకంటే వివో టీ3 5జీ ఫోన్ మన దేశంలో 8జీబీ ం 128జీబీ, 8జీబీ ం 256జీబీ కాన్ఫిగరేషన్‌లతో వరుసగా రూ. 19,999, రూ. 21,999 ధరలకు అందుబాటులో ఉంది. అదే విధంగా వివో టీ4 5జీ ధరలు కూడా ఉండే అవకాశం ఉందని ఆన్ లైన్ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

వివో టీ4 5జీ స్పెసిఫికేషన్లు..

ఆన్ లైన్ నివేదికలు చెబుతున్న దాని ప్రకారం వివో టీ4 5జీ ఫోన్ 120హెర్జ్ రిఫ్రెష్ రేట్ తో 6.67 అంగుళాల ఫుల్ హెచ్డీ ప్లస్ అమోల్డ్ క్వాడ్ కర్వ్డ్ డిస్ ప్లేను కలిగి ఉండొచ్చు. ఇది స్నాప్‌డ్రాగన్ 7ఎస్ జెన్ 3 చిప్‌సెట్ ద్వారా శక్తిని పొందుతుందని భావిస్తున్నారు. ఈ ఫోన్ ఆండ్రాయిడ్ 15-ఆధారిత ఫన్ టచ్ ఓఎస్ 15తో రవాణా అయ్యే అవకాశం ఉంది. ఆప్టిక్స్ విషయానికొస్తే, వివో టీ4 5జీ ఫోన్లో 2-మెగాపిక్సెల్ సెకండరీ సెన్సార్‌తో పాటు ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్)తో కూడిన 50-మెగాపిక్సె సోనీ ల్ఐఎంఎక్స్882 సెన్సార్ అమర్చబడి ఉంటుంది. హ్యాండ్‌సెట్‌లో 32-మెగాపిక్సెల్ ఫ్రంట్ కెమెరా సెన్సార్ ఉంది. అలాగే ఫోన్లో వివో టీ4 5జీ 90వాట్ల ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో 7,300ఎంఏహెచ్ బ్యాటరీతో మద్దతు ఇస్తుందని భావిస్తున్నారు. ఇది ఐపీ బ్లాస్టర్‌తో వస్తుంది. భద్రత కోసం ఇన్-డిస్ప్లే ఫింగర్‌ప్రింట్ సెన్సార్‌ను కలిగి ఉంటుంది. హ్యాండ్‌సెట్ 8.1ఎంఎం ప్రొఫైల్‌తో రావచ్చు. 195 గ్రాముల బరువు ఉండే అవకాశం ఉంది.

# బంగారం VS వెండి: రానున్న కాలంలో ఏది మంచి పెట్టుబడి.. రిస్క్ లేని ఆప్షన్ ఇదే..




బంగారంతో సమానంగా వెండి ధర కూడా భారీగా పెరుగుతుంది. ముఖ్యంగా ఇన్వెస్టర్లకు వెండి భారీ లాభాలను అందించింది. వెండి ధర ఈ ఏడాది ప్రారంభం నుంచి భారీగా పెరిగింది. ముఖ్యంగా వెండిలో పెట్టుబడి పెట్టిన వారికి భారీగా రిటర్న్స్ లభించాయి. ప్రధానంగా వెండి ధర రిటైల్ మార్కెట్లో ఒక కేజీ లక్ష రూపాయలు దాటింది. ఈ నేపథ్యంలో అసలు బంగారం, వెండి ఎందులో పెట్టుబడి పెట్టాలి.. రానున్న పది పదహేను సంవత్సరాల్లో పెట్టుబడులకు ఏది మంచి ఆప్షన్ అనే విషయాలు ఇందులో తెలుసుకుందాం.. బంగారం, వెండి రెండూ దీర్ఘకాలిక పెట్టుబడి పోర్ట్‌ఫోలియోలో భాగం కావచ్చు. అయితే, 5, 10, 15 సంవత్సరాల వ్యవధిలో ఏది మంచి రాబడిని ఇస్తుందనేది అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. గత డేటా, మార్కెట్ ట్రెండ్‌లు, గోల్డ్-సిల్వర్ రేషియో, రిస్క్ స్థాయిలను పరిశీలిస్తే ఈ నిర్ణయం స్పష్టమవుతుంది.

### ప్రస్తుత ధరలు, గత ఏడాది రాబడి

మార్చి 24, 2025 నాటికి, బంగారం ధర ఔన్స్‌కు 3,030 (భారత్‌లో 10 గ్రాములకు రూ.88,500), వెండి ఔన్స్‌కు 33 (భారత్‌లో కిలోకు రూ.1 లక్ష). గత ఏడాది బంగారం 40% పెరిగితే, వెండి 34% పెరిగింది. రెండూ ఆకట్టుకునే రాబడిని ఇచ్చాయి, కానీ వెండి కొంత వెనుకబడింది.

### 5, 10, 15 సంవత్సరాల రాబడి పోలిక

5 సంవత్సరాలు (2020-2025): 2020 నుంచి 2025 వరకు బంగారం ధర 10 గ్రాములకు రూ.48,000 నుంచి రూ.88,500కి పెరిగింది, అంటే సుమారు 84% రాబడి (సంవత్సరానికి 13% సీఏజీఆర్). వెండి ధర కిలోకు రూ.50,000 నుంచి రూ.1 లక్షకు పెరిగింది, అంటే 100% రాబడి (సంవత్సరానికి 15% సీఏజీఆర్). ఈ వ్యవధిలో వెండి బంగారం కంటే మెరుగైన రాబడిని ఇచ్చింది.

10 సంవత్సరాలు (2015-2025): 2015లో బంగారం ధర రూ.26,400 (10 గ్రాములు), 2025లో రూ.88,500, అంటే 235% రాబడి (సంవత్సరానికి 12% సీఏజీఆర్). వెండి రూ.35,000 (కిలో) నుంచి రూ.1 లక్షకు పెరిగింది, అంటే 185% రాబడి (సంవత్సరానికి 11% సీఏజీఆర్). ఈ వ్యవధిలో బంగారం వెండి కంటే మెరుగ్గా రాబడి ఇచ్చింది.

15 సంవత్సరాలు (2010-2025): 2010లో బంగారం ధర రూ.18,500 (10 గ్రాములు), 2025లో రూ.88,500, అంటే 378% రాబడి (సంవత్సరానికి 11% సీఏజీఆర్). వెండి రూ.27,000 (కిలో) నుంచి రూ.1 లక్షకు పెరిగింది, అంటే 270% రాబడి (సంవత్సరానికి 9% సీఏజీఆర్). ఈ వ్యవధిలో కూడా బంగారం వెండి కంటే మెరుగైన రాబడిని ఇచ్చింది.

### ధరల పెరుగుదలకు కారణాలు



బంగారం: బంగారం సురక్షిత పెట్టుబడిగా పరిగణించబడుతుంది. ఇటీవల కేంద్ర బ్యాంకులు ఏటా 1,000 టన్నులకు పైగా బంగారం కొనుగోలు చేస్తున్నాయి. ట్రంప్ టారిఫ్ విధానాలు, ఆర్థిక అనిశ్చితి, అమెరికాలో మాంద్యం భయాలు బంగారం డిమాండ్‌ను పెంచాయి. యూఎస్ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తే డాలర్ బలహీనపడి బంగారం ధరలు మరింత పెరగవచ్చు.

వెండి: వెండి డిమాండ్ ఐదేళ్లుగా సరఫరాను మించిపోతోంది. 2025లో గ్లోబల్ డిమాండ్ 1.20 బిలియన్ ఔన్స్‌లుగా, సరఫరా 1.05 బిలియన్ ఔన్స్‌లుగా అంచనా. పరిశ్రమల డిమాండ్ (ఎలక్ట్రానిక్స్, సోలార్ ప్యానెల్స్, గ్రీన్ టెక్), పెట్టుబడి ఆసక్తి వెండి ధరలను పెంచుతున్నాయి. వెండి మార్కెట్ చిన్నది (%వి%30 బిలియన్ టర్నోవర్), కాబట్టి సరఫరాలో చిన్న మార్పు కూడా ధరలపై పెద్ద ప్రభావం చూపుతుంది.

రిస్క్, అస్థిరత

వెండి బంగారం కంటే ఎక్కువ అస్థిరతను కలిగి ఉంటుంది. 1979-2020 డేటా ప్రకారం, వెండి రోలింగ్ స్టాండర్డ్ డీవియేషన్ (అస్థిరత) బంగారం కంటే దాదాపు రెట్టింపు. 5 సంవత్సరాల వ్యవధిలో వెండి రాబడి -2% నుంచి 21% వరకు స్వింగ్ అయింది, బంగారం 7% నుంచి 19% మధ్యలో ఉంది. దీర్ఘకాలంలో బంగారం స్థిరమైన రాబడిని ఇస్తుంది, వెండి ఎక్కువ రిస్క్‌తో ఉంటుంది.

గోల్డ్-సిల్వర్ రేషియో

గోల్డ్-సిల్వర్ రేషియో ఒక ఔన్స్ బంగారంతో ఎన్ని ఔన్స్‌ల వెండిని కొనుగోలు చేయవచ్చో చూపిస్తుంది. ప్రస్తుతం ఈ రేషియో 3030/33 = 91:1 ఉంది, అంటే 1 ఔన్స్ బంగారం ధరతో 91 ఔన్స్‌ల వెండి కొనవచ్చు. దీర్ఘకాల సగటు రేషియో 70:1. రేషియో ఎక్కువగా ఉంటే (90 కంటే ఎక్కువ), వెండి తక్కువ విలువకు ఉందని, ధర పెరిగే అవకాశం ఉందని సూచిస్తుంది. రేషియో తక్కువగా ఉంటే (70 కంటే తక్కువ), బంగారం తక్కువ విలువకు ఉందని అర్థం. ప్రస్తుత రేషియో 91:1 కాబట్టి, వెండి ధర పెరిగే అవకాశం ఎక్కువ.

### ఏది మంచి పెట్టుబడి?

5 సంవత్సరాల వ్యవధిలో వెండి మంచి రాబడిని ఇవ్వవచ్చు, కానీ 10, 15 సంవత్సరాల దీర్ఘకాలంలో బంగారం స్థిరమైన, మెరుగైన రాబడిని అందిస్తుంది. రిస్క్ తీసుకోగలిగితే వెండి, స్థిరత్వం కోరుకుంటే బంగారం ఎంచుకోవచ్చు. గోల్డ్-సిల్వర్ రేషియోను పరిగణనలోకి తీసుకుంటే, ప్రస్తుతం వెండి ధర పెరిగే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక TGTEL/25/A0784



# సినిమా చిత్రం

## మైండ్ బ్లాక్ చేసిన ప్రగ్య బ్యాక్ లెస్ ఫోజ్



సౌత్‌లో పాపులర్రై, బాలీవుడ్ ని ఏలాలని కలలు గంది ప్రగ్య జైశ్వాల్. ఈ బ్యూటీ ఇటీవల కొంతకాలంగా ముంబైలో సెటిలైంది. అక్కడ తన స్నేహితురాళ్లు మంచు లక్ష్మీ ప్రసన్న, రకుల్ ప్రీత్ లతో కలిసి కెరీర్ వేటలో బిజీ బిజీగా ఉంది. ఇదే సమయంలో హైదరాబాద్ కనెక్షన్స్ ని ప్రగ్య విడిచిపెట్టడం లేదు. తెలుగు పరిశ్రమలో అంది వచ్చే ఏ అవకాశాన్ని వదులుకోవడం లేదు. నటిగా తనను తాను నిరూపించుకునేందుకు ఈ భామ ఇప్పటికే చాలా దూరం ప్రయాణించింది. పోరాటం సాగించింది. దశాబ్ధ కాలంగా అనుకున్నది సాధించడమే ధ్యేయంగా ముందుకు సాగుతోంది. టాలీవుడ్ లో తనదైన ముద్ర వేయాలని తపించిన ఈ భామ కొన్ని అరుదైన అవకాశాలను అందుకుంది. ఆరంభం కంచెలో నటనకు ఆస్కారం ఉన్న పాత్రను అందుకుంది. వరుణ్ తేజ్ డెబ్యూ మూవీకి ప్రగ్య ప్రధాన ఆకర్షణగా మారింది. కానీ ఆ తర్వాత దానిని మరో స్థాయికి తీసుకెళ్లాల్సి ఉండగా, అగ్ర హీరోల సినిమాల్లో గ్లామరస్ పాత్రలకు పరిమితమైంది. ఎన్బీకే సరసన అఖండ, డాకు మహారాజ్ లాంటి భారీ చిత్రాలలో నటించిన ప్రగ్య జైశ్వాల్,




సల్మాన్ తో కిసీ కా భాయ్... లాంటి పరిధి తక్కువ ఉన్న పాత్రల్లో మెరిసింది. బాలయ్యతో రెండు సినిమాలు కమర్షియల్ విజయాలు అందుకున్నా బోల్డ్ పెర్ఫామర్ గా తన గుర్తింపును పరిమితం చేసాయి. తన ఎంపికల గురించి నిజాయితీగా అంగీకరించే ప్రగ్య జైశ్వాల్ తదుపరి మరో పెద్ద అవకాశం కోసం ప్రయత్నిస్తోంది. ఈ గ్యాప్ లో అభిమానులకు సోషల్ మీడియాల ద్వారా టచ్ లో ఉంది. ప్రగ్య నిరంతర బోల్డ్ ఫోటోషూట్లు ఇన్ స్టాలో వైరల్ గా దూసుకెళు తున్నాయి. తాజాగా ఈ భామ బ్యాక్ లెస్ ఫోజ్ లో చెలరేగిపోయిన ఫోటోగ్రాఫ్స్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ప్రగ్య ఖరీదైన బ్లేజర్ ధరించి, తనదైన స్టైల్ లో వీపందం ప్రదర్శించింది. చూపులు తిప్పుకోనివ్వని ఈ లుక్ కుర్రకారు గుండెల్ని మరిగిస్తోంది. అఖండ 2 , టైసన్ నాయుడు లాంటి భారీ చిత్రాల్లో ప్రగ్య నటిస్తోంది.



## ది ప్యారడైజ్ స్టన్నింగ్ లుక్.. వైల్డ్ నాని వెనక్కి తగ్గేలా లేడు

నేచురల్ స్టార్ నాని, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమా ది ప్యారడైజ్. మ్యాడ్ మ్యాక్స్ స్టైల్ షేడ్స్‌తో మిక్స్ చేసిన మాస్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమాపై మొదటి నుంచి ఆసక్తి నెలకొంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతోన్న ఈ చిత్రాన్ని మేకర్స్ భారీ స్థాయిలో ప్లాన్ చేస్తుండటంతో, ప్రతి చిన్న అప్డేట్ మీదా ప్రేక్షకుల్లో, అభిమానుల్లో ప్రత్యేక ఉత్కంఠ నెలకొంటోంది. లేటెస్ట్ గా విడుదలైన నాని లుక్ పోస్టర్ ఆ ఆసక్తిని రెట్టింపు చేస్తోంది. మిషిన్ గన్ తో, వీరుడిలా ముక్తంగా వర్షాన్ని తట్టుకుని నిలబడి ఉన్న నాని లుక్ సినిమాపై ఊహించని ఇంటెన్సిటీని పెంచింది. ఈ విజువల్స్‌కి వెండితెరపై హై వోల్టేజ్ వైబ్ ఇవ్వడం గ్యారెంటీ. 1980ల కాలాన్ని బేస్‌గా తీసుకుని మ్యాడ్ మ్యాక్స్ శైలిలో తెరకెక్కుతోన్న ఈ మూవీకి విజువల్ మాసివ్ ఎక్స్‌పీరియన్స్ అనే ట్యాగ్ ఇప్పటికీ చక్కగా సెట్ అయ్యింది. %ూశ్రీంశీ =ఝఁ - ూ2జు%: సినిమా టోటల్ బడ్జెట్ ఎంతంటే.. ఈ సినిమాను ప్రొడక్షన్ పరంగా ఎంతో గ్రాండ్‌గా డిజైన్ చేస్తున్నారు. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, నిర్మాత సుధాకర్ చెరుకూరి ఇద్దరూ సినిమా విజువల్ రిచ్‌గా ఉండేలా ఎక్కువ బడ్జెట్‌ను కేటాయించినట్లు సమాచారం.

బజ్ ప్రకారం ఈ సినిమా బడ్జెట్ సుమారు 110-120 కోట్లు వరకు ఉండే అవకాశం ఉంది. అన్ని భాషల్లో విడుదలవుతుండటంతో బిజినెస్ పరంగా కూడా భారీ ఆశలు పెట్టుకున్నారు. నాని ఇంతవరకు చేసిన సినిమాల్లో ఇదే అతిపెద్ద బడ్జెట్ ప్రాజెక్ట్ అవుతుందని టాక్. అయితే ఇటీవల ఓ గాసిప్ హల్‌చల్ చేసింది. ఈ చిత్రం రిలీజ్ డేట్‌గా ప్రకటించిన 2026 మార్చి 26న మరో బడా ప్రాజెక్ట్.. రామ్ చరణ్-బుచిబాబు దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమా కూడా విడుదల కావచ్చని ప్రచారం జరిగింది. అంతే కాదు, అదే వారానికి ముందు రణ్‌బీర్ కపూర్ లవ్ అండ్ వార్, యశ్ 'టాక్సిక్' సినిమా కూడా రిలీజ్ కావడం వల్ల నాని తమ రిలీజ్ డేట్‌ను మార్చవచ్చునని చర్చ మొదలైంది. ఈ పోటీలో నిలబడటం కష్టమైపోతుందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అయితే మేకర్స్ ఆ గాసిప్స్‌కు నేటితో ఫుల్ స్టాప్ పెట్టారు. ఇంకా 365 రోజులు అంటూ నాని కొత్త పోస్టర్‌తో పాటు రిలీజ్ డేట్‌ను మరోసారి గుర్తు చేస్తూ అఫీషియల్‌గా 26.3.26 అని ప్రకటించారు. అంటే, ప్యారడైజ్ పోటీలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని స్పష్టమైంది. ఈ పోస్టర్ చూసిన తర్వాత నాని లుక్‌కి మెచ్చిపోయిన నెటిజన్లు నాని షాక్ ఇచ్చేలా ఉన్నాడు.. యాక్షన్‌తో మాస్ మసాలా ప్యారడైజ్ బాంబ్.. ఈసారి వైల్డ్ బాడితో అంటూ కామెంట్లు చేస్తున్నారు. మొత్తంగా చెప్పాలంటే, ప్యారడైజ్ నాని కెరీర్‌లోనే ఒక డిఫరెంట్ స్టెప్ అవుతుందని ఈ పోస్టర్ మరోసారి స్పష్టం చేసింది. రిలీజ్ డేట్‌పై గాసిప్స్ వచ్చినా, మేకర్స్ క్లారిటీ ఇచ్చారంటే సినిమా మీద ఎంత నమ్మకంతో ఉన్నారో అర్థం అవుతుంది. మరి, ఈ యాక్షన్ ఫెస్టివల్ ఎలా ఉంటుందో వచ్చే అప్డేట్స్ ను బట్టి అర్థమవుతుంది.




## మామ- అల్లుడుకి 2025 భలే కలిసొచ్చిందే!




2025 మామ-అల్లుడి కెరీర్ లో గొప్ప ఏడాదిగా మిగిలి పోతుందా? జీవితాంతం గుర్తు పెట్టుకునే గొప్ప సంవత్సరమా? అంటే అవుననే అనాలి. ఇంతకీ ఎవరా మామా అల్లుడు. ఏంటి వారి ప్రత్యేకత అంటే వివరాల్లోకి వెళ్లాల్సిందే. వాళ్లే విక్టరీ వెంకటేష్..అక్కినేని వారసుడు నాగచైతన్య. విక్టరీ వెంకటేష్ హీరోగా నటించిన -సంక్రాంతికి వస్తున్నాం -% పండగ సీజన్లో రిలీజ్ అయి ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. / వెంకటేష్ కెరీర్ లోనే తొలి సెంచరీ నమోదు చేయడమేగాకుండా ఆయన్ని ఏకంగా 300 కోట్ల క్లబ్ లో చేర్చింది. ఒక్క విజయం తో ఏకంగా చిరంజీవి, బాలయ్య, నాగార్జున లాంటి స్టార్లనే వెంకీ వెనక్కి నెట్టేసారు. అప్పటి వరకూ వెంకీ సినిమాలంటే 60-70 కోట్లు రావడం కూడా కష్టం ఉండేది. వెంకటేష్ తో సినిమా అంటే? మార్కెట్ పరంగా ఎన్నో అంశాలు పరిగణలోకి తీసుకోవాల్సి వచ్చేది.కానీ ఒక్క విజయంతో వెంకటేష్ స్టార్ డమ్ మూడింతలు రెట్టింపు అయింది. దీంతో ఆయన పారితోషికం కూడా భారీగా పెరిగింది. ఇక అల్లు నాగాచైతన్య కూడా - తండేల్ - తో 100 కోట్ల క్లబ్ లో కి అడుగు పెట్టిన సంగతి తెలిసిందే. రిలీజ్ కి ముందే సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. చైతన్య తొలి పాన్ ఇండియా రిలీజ్ కావడంతో? అతడు ఎంతో ఎగ్జైట్ మెంట్ తో ఎదురు చూసాడు. రిలీజ్ అనంతరం అతడి నమ్మకం నిలబడింది. ఇప్పటి వరకూ చైతన్య చాలా సినిమాలు చేసాడు. కానీ ఏవీ 80 కోట్లు వసూళ్ళు టి వరకూ చైతన్య చాలా సినిమాలు చేసాడు. కానీ ఏవీ 80 కోట్లు వసూళ్లుదాటలేదు. - తండేల్ - ఏకంగా 100 కోట్లకు పైగా వసూళ్లు తేవడంతో అతడి ఆనందానికి అవధుల్లేవ్. ఈ సినిమా విజయం విషయంలో నాగార్జున ఎంత సంతోషంగా ఉన్నారు? అన్నది చెప్పాల్సిన పనిలేదు. అలా వెంకీ-చైతన్య 2025లో సెంచరీలో నమోదు చేసారు.

## మిరాయ్.. ఇదేం మ్యాజిక్ సజ్జా!



తెలుగు సినిమాల్లో చిన్న సినిమాలు పెద్ద సినిమాల్లా మారిపోతున్న ట్రెండ్‌కు తాజా ఉదాహరణగా నిలుస్తోంది 'మిరాయ్'. తేజా సజ్జా హీరోగా వస్తున్న ఈ సూపర్ యోధ కథపై, అఫిషియల్ టీజర్ రాకముందే ఓ మోస్తరు బజ్ కలగడమేకాదు, బుక్ మై షో లో 25 వేల మందికి పైగా ఇంటరెస్ట్ చూపించడం సినీ పరిశ్రమను కూడా ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇది ప్రమోషన్లు లేకుండా వచ్చిన ప్రీ రిలీజ్ హైప్ అనడం అతిశయోక్తి కాదు. / ఈరోజుల్లో పెద్ద హీరోల సినిమాలు సైతం రిలీజ్ తేదీ దగ్గర పడినా ఆసక్తిని రేపలేక పోతున్న తరుణంలో, ఓ చిన్న హీరో చేస్తున్న సినిమా ఇలా దూసుకుపోతుండటం వెనుక ఓ స్ట్రాంగ్ కాన్సెప్ట్, మంచి టైటిల్, అలాగే సైలెంట్ కానీ మార్మోగేలా డిజైన్ చేసిన ప్రెజెంటేషన్ ఉంది. గతేడాది రిలీజ్ అయిన టైటిల్ గ్లింప్స్‌లోనే ఇది సాధారణ సినిమా కాదన్న ముద్ర పడిపోయింది. అంతే కాదు, అప్పటి నుంచే 'ఇది వేరే లెవెల్ మూవీ అయిపోతుంది' అన్న నమ్మకం మొదలైంది. తేజా సజ్జా క్రేజ్ కు మరొక ముఖ్య కారణం 'హనుమాన్'. ఆ సినిమా తో అతను పెద్దగా ప్రమోషన్స్ లేకుండానే బ్లాక్ బస్టర్ కొట్టేశాడు. ఇప్పుడు ఆ రూట్లోనే మిరాయ్ కూడా సైలెంట్ గానే తన మార్క్ ను చూపెడుతోంది. తక్కువ ఖర్చుతో, అధిక నమ్మకంతో చేసిన సినిమా ఎలా హైప్ క్రియేట్ చేయాలో చూపించిన 'హనుమాన్' తరహా హిట్, మళ్లీ రిపీట్ కావొచ్చన్న టాక్ ఇండస్ట్రీలో స్పష్టంగా వినిపిస్తోంది. సినిమాలో ఏ పాత్రలు ఎలా ఉంటాయో అధికారికంగా బయటకు రాకపోయినా, 'సూపర్ యోధ' కాన్సెప్ట్ చుట్టూ మలచిన ప్రెజెంటేషన్ ఒక అడుగు ముందే ఉంది. సాధారణ సూపర్ హీరోలతో పోల్చుకుంటే మిరాయ్ ఓ ప్రాచీన భావనతో మిక్స్ చేసిన కథగా వుంటుందనే ఊహాలు ఇప్పటికే సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. వీటికి తోడు, తేజా ఎంచుకుంటున్న స్క్రిప్ట్ లైన్ చాలా ఇంట్రెస్టింగ్ గానే ఉండటం వల్ల ప్రేక్షకుల్లో ఈ ఫిల్మ్ పై ఒక ఆసక్తి పెరుగుతోంది. ఇక మిరాయ్ 2025లో బాక్సాఫీస్ వద్ద సైలెంట్ గానే వచ్చి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందా అన్నది హాట్ టాపిక్ గా మారింది. 'ద రాజాసాబ్', 'వార్ 2' లాంటి పెద్ద సినిమాల మధ్య ఓ చిన్న హీరో సినిమా ఇలా తన స్థానం సంపాదించుకోవడం మామూలు విషయం కాదు. ఇది ఇండస్ట్రీలో కథల ఆధారిత విజయాలకు మార్గం చూపించగల శుభ సంకేతంగా కూడా చెప్పొచ్చు. అయితే టీజర్ విడుదలయ్యాక ఈ హైప్ నిలబడుతుందా? పెరుగుతుందా అనేది మరో కీలకం విషయం. మరి తేజా సజ్జా కష్టానికి అదృష్టం ఎంతవరకు సహకరిస్తుందో చూడాలి.






## కన్నప్పను కాపాడిన రుద్ర!




మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా చెప్పుకుంటున్న కన్నప్ప నేడు వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయింది. ఈ సినిమా అనౌన్స్ చేసినప్పటి నుంచి వార్తల్లోనే ఉంది. రుద్ర పాత్రలో ప్రభాస్ నటిస్తున్నాడని వార్తలు వచ్చిన నేపథ్యంలో సినిమా ఎలా ఉండబోతుందో అని అందరూ ఆసక్తిగా ఎదురు చూశారు. అందరు అనుకున్నట్లుగా ఈ సినిమాను ప్రభాసే నిలబెట్టేవాడు. ఈ సినిమాలో ఆయన కనిపించేది 20 నిమిషాలే అయినా.. ఆ సన్నివేశాలే సినిమాలకు కీలకం. సెకండాఫ్‌లో ప్రభాస్ ఎంట్రీ ఉంటుంది. రుద్ర పాత్ర తెరపై కనిపించగానే థియేటర్స్‌లో విజిల్స్ పడతాయి. ప్రభాస్ ఫ్యాన్స్ కోరుకున్నట్లుగానే ఆయన ఎంట్రీ గ్రాండ్‌గా ఉంటుంది. ఇక ఆయన చెప్పే డైలాగ్స్ విజిల్స్ కొట్టిస్తాయి. తిన్నడుతో పాటు నెమలితో రుద్ర చేసే కామెడీ సంభాషణలు ఆకట్టుకుంటాయి. రుద్ర పాత్రకు ప్రభాస్‌ని తప్ప వేరే హీరోని ఊహించుకోలేమని సినిమా చూసిన నెటిజన్స్ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. . ఇక మోహన్ బాబు తనదైన డైలాగ్ డెలివరీతో మహాదేవ శాస్త్రిగా అద్భుత నటన కనబరిచాడు. హీరోయిన్ ప్రీతి ముకుందన్ చక్కగా చేసింది. మంచు విష్ణు కూడా తన కెరీర్‌లో బెస్ట్ ఫెర్పార్మెన్స్ ఇచ్చాడు. ముఖ్యంగా క్లైమాక్స్‌లో విష్ణు నటన అందరినీ ఆకట్టుకుంటుంది.

## 100కోట్ల డిజాస్టర్ తరువాత మరో లక్కీ ఛాన్స్?



సౌత్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్‌కు బాలీవుడ్ ఎంట్రీ పెద్ద నిరాశను మిగిల్చింది. అట్లీ దర్శకత్వం వహించిన తమిళ బ్లాక్‌బస్టర్ 'తెరి' ఆధారంగా తెరకెక్కించిన హిందీ చిత్రం బేబీ జాన్. అయితే ఈ సినిమా ద్వారా ఆమె హిందీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఇందులో ఆమెకు వన్ ఆఫ్ ది లీడ్ పాత్రే అయినా, సినిమా ఫెయిల్యూర్‌తో పాటు ఆమె నటన కూడా విమర్శలు ఎదుర్కొంది. / వరుణ్ ధవన్, జాకీ ష్రాఫ్ లాంటి స్టార్‌లతో కూడిన భారీ బడ్జెట్ మూవీ అయినా, కేవలం రూ.39.28 కోట్లే వసూలు చేయడం అందరికి షాక్ ఇచ్చింది. ఇక దాదాపు రూ.160 కోట్ల బడ్జెట్ ఉన్న ఈ చిత్రానికి భయంకరమైన లాస్ కలిగించింది. ముఖ్యంగా కీర్తి సురేష్ పోషించిన డాక్టర్ మీర వర్మ పాత్ర ప్రేక్షకులలో ఎమోషనల్ కనెక్షన్ రాకపోవడం గమనార్హం. ఆమె నటనపై కూడా విమర్శలు వచ్చాయి. మహానటితో మెప్పించిన ఆమె ఈ సినిమాలో మెరుగ్గా కనిపించలేదన్న అభిప్రాయం స్పష్టంగా వ్యక్తమైంది. ఈ నేపథ్యం చూస్తే, బాలీవుడ్‌లో ఆమె ప్రయాణం ప్రారంభమవకముందే ముగిసినట్టేనా అనే అనుమానాలు కలుగడం సహజం. గతంలో కొంతమంది సౌత్ బ్యూటీలు బాలీవుడ్ లో క్లిక్కయిన కూడా ఎక్కువ కాలం నిలవలేదు. అలాంటిది ఫస్ట్ సినిమాకే 100 కోట్లు నష్టాలు రావడంతో అమ్మడిపై ఎవరు ఫోకస్ చేయరని కథనాలు వచ్చేశాయి. కానీ తాజాగా వస్తున్న ఓ వార్త మాత్రం ఆమె కెరీర్ పై కొత్త ఆసక్తిని రేకెత్తిస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్‌తో కీర్తి కలిసి నటించే అవకాశం ఉందట. ఇది తుది అఫీషియల్ కాకపోయినా, ఇందుకు సంబంధించి బాలీవుడ్ వర్గాల్లో చర్చ సాగుతోందని సమాచారం. రణబీర్ కపూర్ ప్రస్తుతం లవ్ అండ్ వార్, రామాయణం, ధూమ్ 4 వంటి భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నా, ఒక కొత్త ఎమోషనల్ లవ్ స్టోరీ కోసం నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారని టాక్.

**ఆ ప్రాజెక్ట్‌కి కీర్తి ఎంపిక కావడం జరిగితే, ఆమెకు :**

సినిమా టోటల్ బడ్జెట్ ఎంతంటే.. ఆ ప్రాజెక్ట్‌కి కీర్తి ఎంపిక కావడం జరిగితే, ఆమెబాలీవుడ్‌లో రెండో అవకాశం లభించనుంది. ఈసారి మాత్రం బలమైన స్క్రిప్ట్, మల్టీ లేయర్డ్ పాత్రతో ప్రేక్షకులను ఆకట్టుకునే అవకాశముంది. దక్షిణాదిలో తన ప్రూవన్ స్కిల్స్ ఉన్నప్పటికీ, బాలీవుడ్ ప్రేక్షకులకు కీర్తి సురేష్ నటన సరైన కాన్వాస్‌లో చూపించాల్సిన అవసరం ఉంది. రణబీర్ లాంటి వెర్సటైల్ నటుడితో కలిసి నటించడం ఆమె కెరీర్‌కు మళ్లీ ఊపునిస్తే ఆశ్చర్యం లేదు. ఇక బాలీవుడ్‌లో ఆమె మళ్లీ బౌన్స్ బ్యాక్ అవుతుందో లేదో చూడాలి.

Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh,epaper. www.prabhatha suryaa.com. Email. Prabhata surya @gmail.com.Rni TGTEL/25/A0784.